
# ఐక్య ఉపాధ్యాయ

UTF

సంపుటి 3 ★ సంచిక 11 నవంబరు, 1977


## ఉరి!

ఓ ప్రభుతా!
ఏ లక్ష్యానికి నీ గురి?
ఏ గమ్యానికి నీ దారి?
నిరక్షరాస్యత నిర్మూలనకా?
కాదు ... కాదు....
నిరుద్యోగంబాపటానికా?
లేదు .. లేదు....
మరి........
ముప్పయేళ్ళ పాలనలో
మాకు తెలిసిందొక్కటే ....
అది....
మాటిమాటికి మారే
మతిమాలిన శాసనాలతో
చదువునూ....చదువరినీ
గురువునూ .. అందరినీ
కటగట్టి నీవు తీస్తున్నది ఉరి!





రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

## లేఖలు

## అభిప్రాయాలు

### రాజనవిద్యా ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రము పటమట – ట్రయినీల యిబ్బందులు

గత 30 సంవత్సరాలుగా ఇక్కడ ఈ కేంద్రము నడుపబడు ...ది. ట్రయినీలకు కావలసిన కనీస సౌకర్యాలుకూడా లేక ...బాధ పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు, ...లోనికి ప్రవేశించినది.

ప్రభుత్వమువారు రోజుకు 75 పైసలు మాత్రమే స్టైపెండుగ యిచ్చెదరట. ఇది గత 30 సంవత్సరములుగా మార్చబడ...

కాన ప్రభుత్వమువారు వెంటనే సరియైన వసతి కల్పించ...సి, స్టైపెండు రోజుకు రు.10/-లుగా పెంచి, వయోజన విద్యావ్యాప్తికి, తన్మూలముగా నిరక్షరాస్యతా నిర్మూలనకు సహాయ...పడవలసినదిగా కోరుచున్నాను

కె. సూర్యనారాయణరాజు, కోలమూరు.

### కల్వకుర్తి శాఖ విజ్ఞప్తి

మా కల్వకుర్తి పంచాయితీ సమితిలో 1968 నుండి 1970 ...కు కరవుభత్యమునందు కోయబడిన 50% కరవుభత్యమును ...చెల్లించినారు. పైన తెల్పిన సమయమున ఇక్కడ పనిచేయు...చుటు ఆంధ్ర ప్రాంతమునకు చెందిన ఉపాధ్యాయ సోదరులు "తెలంగాణా ఉద్యమ" సందర్భమున తమ ప్రాంతములకు బదిలీ ...బడిరి. కాని అధికారులు వారి డబ్బును వారి చిరునామాలు ...ఉంచిన పంపనట్లు తెలియ వచ్చింది. సంబంధిత అధికారులను ...యమై ప్రశ్నించగా వారి చిరునామాలు తెలిపిన లేక వారి ...డి బకాయిల చెల్లింపునకు దరఖాస్తులు సంబంధిత సమితి ...లయములకు మరియు జిల్లాపరిషత్‌లకు వారి ఖాతాలను బదిలీ ...టకు అంగీకరించినారు కల్వకుర్తి సమితి నుండి ఆంధ్ర ప్రాంతమునకు బదిలీ కాబడిన ఉపాధ్యాయులనుండి దరఖాస్తులను ...కె ఓ. కల్వకుర్తిగారి పేర పంపుచు దరఖాస్తు కాపీలను ప్రధాన ...కార్యదర్శి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సమితిశాఖకల్వకుర్తికికూడా ...పంపవలసిందిగా కోరుచున్నాను.

టి. రామకృష్ణారెడ్డి, అధ్యక్షుడు, ఏ.పి యు టి.యఫ్.
కల్వకుర్తిశాఖ, మహబూబ్‌నగర్‌జిల్లా.

### ...ట్ర... గ్రాడ్యుయేట్ల సమస్యలు

...మేనేజిమెంట్ల క్రింద అన్‌ట్రయిన్డ్ ...ములనుండి పనిచేస్తున్నవారున్నారు. ...మానంగా అర్హతక్రింద 96-200/ ... జి. ఓ. 1146 తేదీ 27_9_75 ...శ్యం కలిగించలేదు.

...లో 6 సంవత్సరముల సర్వీసు ఉన్నది. ...ణపొందుటకు వివిధ శిక్షణాకళాశాలలకు ఇంతవరకు సీటు రాలేదు. సీట్లు ఎప...

అక్టోబరు సంచిక ముఖచిత్రం, సంపాదకీయం విద్యాశాఖాధికారులకు గుణపాఠంగా ఉన్నది. మార్క్‌గారి గేయం 'కర్తవ్యం' నిజంగానే కర్తవ్యాన్ని నిర్దేశిస్తున్నది

— శ్రీ జి. యస్. ప్రసాద్, పాలకొల్లు.

సంపాదకీయం సమయోచితంగా ఉంది. శ్రీమతి అనిలాదేవిగారి వ్యాసంలో గమనించదగిన అనేక అంశాలున్నవి.

— శ్రీ కె. ప్రసాద్‌బాబు, పిడతమామిడి.

ఉపాధ్యాయ సమస్యా పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు, చైతన్యపరుస్తున్నందుకు ఐక్య ఉపాధ్యాయకు నా అభినందనలు.

— శ్రీ యస్. జనార్దనరాజు, మునగాల.

గత సంచిక ముఖచిత్రం "జంతర్ మంతర్" దాని వ్యాఖ్య వ్యంగ్య వైభవాన్ని అందుకొన్నది. అలా చిత్రాల ద్వారా, గేయాల ద్వారా, వివిధ శీర్షికలద్వారా మమ్మల్ని చైతన్య పరుస్తున్నందుకు ధన్యవాదాలు.

— శ్రీ ఆర్. నరిసింగరావు అండ్ స్టాఫ్, జంగంపల్లి.

కార్టూన్ దాని గేయం మన రాష్ట్ర విద్యావిధానానికి ప్రతిబింబంగా ఉన్నది. సంపాదకీయం సమయోచితంగా, సద్విమర్శాపూర్వకంగా రూపొందింపబడింది.

— కె. నారాయణమూర్తి, అనంతవరం.

---

యంలో యస్.జి.బి.టి. అయిన గ్రాడ్యుయేట్లలో వారి యస్.జి.బి.టి. సీనియారిటీ చూసి, మాకు వారికి పోటీపెట్టి సీట్లు నిరాకరిస్తున్నారు. అందువలన ఎన్ని సంవత్సరాలైనా శిక్షణపొందే అవకాశం లేకుండా పోతున్నది. జి.ఓ. 494 తేదీ 23-4-77 ప్రకారం మూడు సంవత్సరాలు శిక్షణపొందు గడువు పొడిగించినా కావలసినఏర్పాట్లు లేవు. ఓ సంవత్సరం పుణ్యకాలంకాస్తా గడిచిపోయింది.

6 సంవత్సరాల క్రితం హెచ్.యస్.సి అర్హతలో యల్.డి. సి.గా చేరినవారు రూ. 300 మూల వేతనం పొందుతుండగా మేము ఎన్ని సంవత్సరాలు పనిచేసినా 250-480/250 స్కేలులో ఇంక్రిమెంట్లు లేకుండా గొర్రె తోకలాగా నిల్చిపోయిఉంది.

పోనీ అదనపు అర్హత ఉన్నవారికి జి ఓ 928 తేదీ13-9-77 ప్రకారం ఏమైనా మా కేడర్‌కు లాభమున్నదంటే అదీలేదు ఈవిధంగా ప్రభుత్వం మాపట్ల పక్షపాతదృష్టి చూపుతున్నది.

కాన 250-430 స్కేలులో 1-1-74 నుండి సాంవత్సరిక ఇంక్రిమెంట్లు ఇవ్వాలనీ, సర్వీసులో ఉన్నవారికి బి. యిడి. సీట్లు కేటాయించాలని లేదా ప్రయివేటుగా శిక్షణపొందే అవకాశమన్నా యివ్వాలని కోరుతున్నాను.

కె. శేషయ్య, చేగొమ్మ, ఖమ్మంజిల్లా.

**IKYA UPADHYAYA**

Life Subscription 116-00
Yearly " 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం :
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 3 నవంబరు 1977 సంచిక 11


# తుఫాను బాధితుల్ని తక్షణం ఆదుకోండి!

1977 నవంబరు 19వ తేదీ. అకస్మాత్తుగా మిన్ను విరిగి మీద పడిన ఆరోజు. పెనుతుపాను విలయతాండవం చేసింది. జల ప్రళయం ఊళ్ళకు ఊళ్ళనే తుడిచి పెట్టింది. నేలమట్టమైన పేదల నివాసాలు కూకటి వేళ్ళతో కూలిన మహావృక్షాలు, కప్పులు ఎగిరిపోయిన ఇళ్ళు, నీటమునిగిన ఓడెలు .... పంట పొలాల్లో ఇసుక మేటలు, సర్వత్రా మానవ మృతదేహాలు, జంతుకళేబరాలు-ఇవీ కోస్తా ఆంధ్రజిల్లాల్లో .... ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ... అందునా దివిసీమలో అడుగడుగునా మనకు కన్పించే హృదయ విదారక బీభత్స దృశ్యాలు.

ఇప్పటికి వచ్చిన వార్తల్ని బట్టి పదివేల పైన నిండుప్రాణాలు నిలువునా బలి అయ్యాయి. పశుపక్ష్యాది ప్రాణులకు ఇక అంతేలేదు. ఆ బ్రతికిన వాళ్ళయినా నోటి దగ్గరి

## సంపాదకీయం

కూడు నీళ్ళపాలయి, కొంపాగోడూ కోల్పోయి, త్రాగటానికి మంచినీరు దొరక్క, ఆప్తుల్ని బంధువుల్ని కోల్పోయి అంటు రోగాల మధ్య అల్లాడి పోతున్నారు. హాహాకారాలు చేస్తున్నారు. వారందరికీ మా ప్రగాఢ సంతాప సానుభూతులు!

ఎంత సంతాపం వెల్లడించినా, ఎంత సానుభూతితో ఓదార్చినా వారి బాధ తీర్చలేనిది. వారి అనంతరోదన ఆర్పలేనిది. అయినా మన ప్రయత్నం మనం చేసి తీరాలి. ఆర్తుల్ని వెంటనే కదిలి ఆదుకోవాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కబెట్టక యుద్ధప్రాతిపదికపై అన్ని సహాయ సహకారాలందించాలి. అంటువ్యాధుల నివారణకు తక్షణం వైద్య సౌకర్యాలు కల్పించాలి. బ్రతికి బయటపడిన వారైనా కోలుకొనడానికి అవసరమైన అన్ని సదుపాయాలు చేయాలి. రైతులకు శిస్తురెమిషన్‌తో పాటు ఋణాలవసూళ్ళు వాయిదావేసి కావలసిన ధనసహాయం చేయాలి. ఛిన్నాభిన్నమైన కమ్యూనికేషన్స్ అత్యవసర ప్రాతిపదికపై పునరుద్ధరించాలి. బీదలు నివసించే వాడలు అతి త్వరితంగా పునర్నిర్మించి పునరావాసం కల్పించాలి. వారికి పనిపాటలు చూపాలి. పునరావాసం, ప్రత్యామ్నాయ ఉపాధి సదుపాయాలు కల్పించేంతవరకు సర్వస్వం కోల్పోయి కట్టుగుడ్డలతో వచ్చిన అభాగ్యుల పోషణ బాధ్యత ప్రభుత్వమే వహించాలి. వారికి వినియోగించే సొమ్ము దళారీలపాలు గాకుండా అఖిల పక్ష సహాయ కమిటీలద్వారా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఇదే అదనని అధిక లాభాపేక్షతో జీవితావసర వస్తువుల ధరలు పెంచే రాబందులపై కఠినచర్యలు తీసుకోవాలి. జీవితావసర వస్తువుల్ని ప్రభుత్వమే చౌకధరలకు అందించాలి.

ఈ తుపాను వరద ప్రమాదాల్లో కొందరు ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడ ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలను తక్షణం ఆదుకోవాలి. మరెందరో నిరాశ్రయులయ్యారు. వారికి వెంటనే రెండు నెలల జీతం ఉచితంగాను, రెండు నెలల జీతం అడ్వాన్సుగాను ఇవ్వాలి.


అంతేగాక పెక్కు పాఠశాల భవనాలు కూలిపోయాయి. మరెన్నో నిరుపయోగం అయ్యాయి. వాటన్నిటినీ అతిత్వరితంగా పునరుద్ధరించాలి.

జాతికి సంబంధించిన ఈ ఘోర విపత్కర పరిస్థితినుండి కోలుకొనే దానికి ఉపాధ్యాయవర్గంకూడా తమశక్తి కొలదీ విరాళాలందించి, వలంటీర్లుగా సహకరించి, తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఈ సందర్భంలో అభ్యర్థిస్తున్నాం.

సముద్ర తీర ప్రాంతాలలోను, బీదలు నివసించేవాడల్లోను, తుపానులనుండి వరదలనుండి రక్షణ పొందేందుకు దీర్ఘకాలిక చర్యలు గైకొనాలని యీ సందర్భంగా ప్రభుత్వానికి గురుచేస్తున్నాం. అందుకు ప్రతిగ్రామంలో ముఖ్యంగా హరిజనవాడల్లో, కార్మికుల పేటల్లో ఒక గట్టి పాఠశాల భవనం నిర్మించటం అత్యంతావశ్యక చర్య అని దానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## విజ్ఞప్తి

తుపాను కారణంగా విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిన కారణాన నవంబరు సంచిక ఆలస్యంగా వెలువడుతున్నది. దానికి పాఠకులు క్షమించి సహకరింప గోరుతున్నాము. —సం॥



## బాలల వికాసానికి చైనాలో నవనందనాలు

15వ అంతర్జాతీయ శిశువైద్యుల నిపుణుల సభలో పాల్గొనేందుకు గతమాసం చివర ఢిల్లీ వచ్చిన చైనా వైద్య ప్రముఖుడు డా॥ చేపువాకాంగ్ తమదేశంలో బాలల వికాసానికి తీసుకొంటున్న చర్యలు ఒక ఇంటర్వ్యూలో ఈ క్రింది విధంగా వివరించారు.

చైనాలో ఈనాటి దంపతులు తమపిల్లల పోషణ, పెంపక భారాలను శిశుపోషణాలయాలలోని నర్సులకు, అధ్యాపకులకు వదిలివేస్తున్నారు. ఈ విధంగా సామూహిక జీవనపరిస్థితులమధ్య పెరిగిన పిల్లలకు, ఇళ్ళవద్ద పెరిగిన పిల్లలకు దైహిక మానసిక వికాసంలో ఎంతో వ్యత్యాసం కానవస్తున్నది.

ఇళ్ళవద్ద కుటుంబాలమధ్య పెరిగే పిల్లలు ఎక్కువతిండి ధ్యాసతో వుంటారు. ఆహార సేవనంలో కూడా వారు క్రమశిక్షణ పాటించరు. ఎక్కువగా ఏడుస్తుంటారు. అలాగాక నర్సుల పర్యవేక్షణలో శిశుపోషణాలయంలో పెరిగే పిల్లలు అన్ని విధాలా ఉత్సాహంగా, ఆరోగ్యంగా క్రమశిక్షణతో పెరుగుతారు.

### చైనాలో మహిళలు

చైనాలో 90 శాతం మహిళలు ఉద్యోగాలలో వున్నారు వీరు ఉదయం గం. 7-30 నుండి సాయంత్రం 6 గం.ల వరకూ పని చేయలసి వుంటుంది. మధ్యలో 2 గంటలు విశ్రాంతి వుంటుంది ఇటువంటివారు ఉదయం తమపిల్లల్ని నర్సరీలో చేర్చి సాయంత్రం ఇళ్ళకు తీసుకు వెళతారు. పట్టణాలలో మాత్రం వారాంతపు సెలవు రోజున పిల్లలు ఇళ్ళకు వెళ్తారు.

### కుటుంబనియంత్రణ

చైనాలో కుటుంబనియంత్రణకు విశేష ప్రాధాన్యం ఇస్తారు. అయితే నిర్బంధం అనేదిలేదు. కృత్రిమ గర్భనిరోధక సాధనాల్ని ప్రోత్సహిస్తారు. శస్త్రచికిత్సలకు ప్రాధాన్యం ఇవ్వరు. బిడ్డకు బిడ్డకు 5 సం.ల వ్యవధానం వుంటుంది.

అంతేగాక చైనాలో ఆలస్యపు వివాహాలు ఎక్కువ. పురుషులకు 28 ఏళ్ళకు స్త్రీలకు 25 ఏళ్ళకు సామాన్యంగా వివాహాలు చేసుకుంటారు. అందువలన వీరి విద్యాభ్యాసానికి అంతరాయం వుండదు. ఒకవేళ ఈలోగా పెళ్ళిచేసుకొన్నా గర్భంవస్తే ఎబార్షన్ చేయిస్తారు. అదే విధంగా కాన్పుకు కాన్పుకు మధ్య 5 సం.లు ఎడంలేకుండా గర్భంవస్తే గర్భ స్రావం చేయిస్తారు.

### వైద్య సౌకర్యాలు

ఈనాడు చైనాలో 18 లక్షల వైద్యులు కాలినడకన తిరుగుతూ గ్రామాలలో వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రతి 300 నుండి 500 మందికి ఒక సంచార వైద్యుడు వున్నాడు. ఇంచుమించు ప్రతి వైద్యుడు గ్రామీణ ప్రాంతాలతో వైద్య సర్వీసుకు వెళ్తుంటాడు.

వైద్య విద్యలో స్వల్పకాలిక కోర్సుల ద్వారా కార్మికుల్ని, విద్యార్థుల్ని బేర్‌ఫుట్ డాక్టర్లుగా రూపొందించి యీ విధమైన సేవలకు ఉపయోగిస్తున్నారు. గత 25 సంవత్సరాలుగా ఈ విధంగా గ్రామాల్లో వైద్య సదుపాయాలకు చైనా ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతవల్ల కలరా, ప్లేగు, సిఫిలిస్, కాలాఅజర్ వంటి వ్యాధులు పూర్తిగా నిర్మూలింపబడ్డాయి. పోలియో, డిఫ్తీరియా వంటి వ్యాధులను చాలవరకు తగ్గించారు. దానికి తోడు బిడ్డలకు పౌష్టికాహార లోపం లేదు. ఫలితంగా శిశు మరణాల సంఖ్య చాలా తగ్గిపోయింది. చైనాలో పిల్లలిప్పుడు అజానుబాహువులుగా, దృఢకాయులుగా ఉంటున్నారు.

— ఇదీ జనచైనాలో జరుగుతున్న అభివృద్ధి
మరి మనదేశంలోనో... ?

## నిరుద్యోగంలో అగ్రస్థానం వహించిన ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్నిరాష్ట్రాలకంటె నిరుద్యోగంలో అగ్రస్థానం వహించినట్లు రాష్ట్ర ఆర్థిక గణాంకశాఖ విడుదల చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

1966-70లో అఖిల భారత స్థాయిలో నిరుద్యోగులసంఖ్య 195.5 శాతం పెరిగితే, ఆంధ్రప్రదేశ్‌లో ఆ సంఖ్య 325.4 శాతానికి పెరిగింది.

1970-75 మధ్యకాలంలో అఖిల భారత స్థాయిలో 238.4 శాతం పెరిగితే, మనరాష్ట్రంలో ఆ సంఖ్య 271.1 శాతానికి పెరిగింది.

ఇక 1969-75 మధ్యకాలంలో రాష్ట్రంలో కామర్స్ నిరుద్యోగులసంఖ్య 910 శాతం, సైన్స్ పట్టభద్రులు 43.89 శాతం, ఆర్ట్సు పట్టభద్రులు 191 3 శాతం పెరిగారట!

1975 లో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో నమోదైన పోస్టు గ్రాడ్యుయేట్లు ఆ ఒక్క సంవత్సరంలోనే 338.9 శాతం పెరిగారట.

వీరిలోనూ ఆర్ట్స పోస్టు గ్రాడ్యుయేట్లు జాతీయస్థాయిలో నమోదయిన వారు 268.6 శాతం అయితే రాష్ట్రంలో 428 6 పెరిగేరట!

వైద్య నిరుద్యోగుల సంఖ్య జాతీయ స్థాయిలో 318 శాతం పెరిగితే ఆంధ్రప్రదేశ్‌లో 930 శాతం పెరిగిందట!

—ఇది 30 సం॥ల కాంగ్రెసు పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి!

### ఉద్యోగులకు నెల జీతం అడ్వాన్సు

తుపాను దెబ్బతిన్న కృష్ణా, గుంటూరు, ప్రకాశంజిల్లాల లోని యన్.జి ఓలకు, స్థానిక సంస్థల ఉద్యోగులకు నెల జీతం ప్రత్యేక అడ్వాన్స్‌గా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. పండుగ అడ్వాన్స నిబంధనలే దీనికి వర్తిస్తాయి. ఈ ఋణాన్ని జనవరి జీతంనుండి తిరిగి వసూలు చేయటం ప్రారంభిస్తారు. ఈమూడు జిల్లాలలోని తుపాను బాధిత ఉద్యోగులకు నిర్బంధ డిపాజిట్ మొత్తాన్ని ముందుగానే చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# కవులు గేయాలు!

## కర్తవ్యం

—కొల్లూరి సూర్యనారాయణమూర్తి, అమలాపురం.

రా... రా... రా...
నవయువకా !
నడుముందుకు
వెనుకాడక.
రాచబాటునొదిలి
రాళ్ళగుట్టనెక్క నేల?
ప్రగతిగీతిమాని
పలవరింతలేల?
వేషాలతో... కావేషాలతో
కాలం గడపకు
పనికిమాలిన చెత్తసాహిత్యం
ప్రక్కకు చేరనీయకు
ప్రాంతీయ సంకుచిత ఉద్యమాలతో
పక్కదోవ బట్టకు
అమేయ అపారమైన నీశక్తి
జాతికి ఉపయోగించాలి!
కష్టజీవుల కడగళ్ళకు
ముక్తి చూపించాలి!

## ఏం కలం ? ఏం గళం ?

—శ్రీ అంపశ్రీ, కొల్లాపూర్

కలంపట్టి వ్రాసేది మనమే
గళం ఎత్తి పాడేది మనమే
ఎందుకూ పనికిరాని
అంబోతును అధ్యక్ష పీఠమెక్కించి
ఇంద్రుడవు - దేవేంద్రుడవు
ఇంద్రసుతుని - హితుని
మేనమామవని, కరికరభిత్
గిరిగిరి భిత్తని
—పొగిడేది అది ఒక కలమా ?
నిరంకుశ నిర్బంధ చట్టాలతో
ప్రజాస్వామ్య హక్కులుహరించి
నిండుప్రాణాలు నిలువునాతీసి
దేశభక్తులందరినీ జైళ్ళల్లోకుక్కి
నక్క వినయాల, టక్కుటమారాల
నియంతృత్వనేతల్ని పొగుడుతూ
—పాడేది అది ఒక గళమా ?

## ఒక రోజు వేతనం తుఫాను బాధితులకు విరాళమివ్వండి

నవంబరు 18, 19 తేదీలలో సంభవించిన తుఫాను సందర్భంగా కృష్ణ, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు ఘోర నష్టాలకు గురయ్యాయి. పదివేల మందికి పైగా అశువులు కోల్పోయారు, వేలాది కొంపలు కూలిపోయాయి, లక్షలాది నిరాశ్రయులయ్యారు. కోట్లాది రూపాయల పంట ధ్వంసమయింది. పశువుల, పరిశ్రమల నష్టం చెప్పతరం కాదు. ప్రకృతి ప్రళయ తాండవంచే తల్లడిల్లిపోయిన వారికి మనం సానుభూతి తెలిపాం. అంతమాత్రమే చాలదు. ఆర్థికంగా ఆదుకోవడం మన కర్తవ్యం; ఒకరోజు వేతనం తుఫాను బాధితులకు విరాళంగా ఇచ్చి ఆదుకోనండి. సేవా శిబిరాలలో వలంటీర్లుగా చేరి వారి కన్నీరు తుడవండి.

కొందరు ఉపాధ్యాయులు కూడా మృత్యువాత బడ్డారు, మరెందరో నిరాశ్రయులయ్యారు. వెంటనే వారి కుటుంబాలను, వారిని ఆదుకోవలసిందిగా, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, తదితర అధికారులకు విజ్ఞప్తి అందించాం. రెండు నెలల జీతం ఎక్స్‌గ్రేషియోగా, రెండు నెలల జీతం అడ్వాన్సుగా ఇవ్వాలని కోరాం. అంతేగాకుండా ప్రతిగ్రామంలో ప్రమాదాలసమయంలో రక్షణఇచ్చేందుకు ఒక గట్టి పాఠశాల భవనం నిర్మించాలని కోరాం. దానికి మంచి ప్రాచుర్యం లభించింది. అది కార్యరూపం ధరించేలా చూడాలి.

త్యాగం చెయ్యడంలో ఉపాధ్యాయు లెవ్వరికీ తీసిపోరని నిరూపించాలి.

ఒకరోజు వేతనం విరాళంగా ఇవ్వండి.

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్


## ఐక్య ఉపాధ్యాయ ప్రకటన రేట్లు

| | |
|---|---|
| 4 వ కవరు పేజీ | రు. 300-00 |
| 2, 3 కవరు పేజీలు (ఒక్కొక్కటి) | రు. 250-00 |
| లోపలి పూర్తి పేజీ | రు. 200-00 |
| లోపలి (అర) ½ పేజీ | రు. 100-00 |
| లోపలి (పావు) ¼ పేజీ | రు. 50-00 |

ఖమ్మం విద్యాగోష్ఠి

# 10+2+3 విద్య - పరిణామాలు

శ్రీ వై. వి. సుబ్బారావు
ప్రధానకార్యదర్శి, AIFEPSTA

ఉపాధ్యాయ ఉద్యమం దేశవ్యాప్తంగా ఎంతో కాలం ఆందోళన చేసిన తర్వాత విద్యా విధాన సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం 1964లో కొఠారికమిషన్‌ని నియమించింది. ఆ కమిషన్ నివేదిక 1966లో ప్రభుత్వానికందటం, దానిని ఆమోదించి 1966 - 67 లలో అమలు పరుస్తామని ప్రకటించటం జరిగింది. ఆ సందర్భంలో ఆ నివేదికలోని లోటుపాట్లనుచర్చించి సవరణలతో అమలు పరచాలని ఉపాధ్యాయ ఉద్యమం కోరింది. కాని ఆచరణలో ఆ నివేదిక నీరుగార్చబడింది. రాష్ట్రానికొకరకంగా అమలువరచబడింది. ఫలితంగా మౌలికమైన మార్పులు కొనసాగక ఎక్కడవేసిన గొంగళి అక్కడేవుంది.

ఆ రిపోర్టులోని ఒకభాగం 'యూనివర్సల్ ప్యాటర్న్ ఆఫ్ ఎడ్యుకేషన్ త్రూఔట్ ది కంట్రీ' అనేది. అదే ఇప్పుడు మన చర్చనీయాంశం.

కమీషన్ రిపోర్టు, 2వఅధ్యాయంలో విద్యానిర్మాణాన్ని గురించి చెప్పబడింది. అది ఈక్రింది విధంగావుంది.

మొదటిదశ : 1నుండి 3సం.ల పరిమితిగల ప్రీస్కూలు

రెండవదశ : 7 లేక 8 సం.ల ప్రాథమిక స్థాయి. (4లేక 5సం.ల లోయర్ ప్రైమరీ+3సం ల అప్పర్ ప్రైమరీ)

మూడవదశ : 3సం.ల ఉన్నత పాఠశాలల స్థాయి లేదా 3 సం.ల వృత్తివిద్య.

నాల్గవదశ : 2 సం.ల హైయర్ సెకండరీ స్థాయి.

ఐదవదశ : 3 సం. డిగ్రీస్థాయి.

—అంటే ప్రీస్కూలుగాక 15 లేక 16 సం.ల విద్యాకాలాన్ని ఆకమీషన్ నిర్ణయించింది. ఆయారాష్ట్ర ప్రభుత్వాలు ఈ విద్యాకాలాన్ని ఎంతవరకు అమలు పరుస్తున్నారో పరిశీలిద్దాం.

**మొదటి దశ:** 1 నుండి 3 సం.ల ప్రీ స్కూలును గురించి ఏ రాష్ట్రప్రభుత్వమూ శ్రద్ధ వహించటంలేదు. దానితో స్పెషల్‌స్కూళ్ళు పుట్టగొడుగుల్లా లేచాయి. వాటిల్లో కలవారి బిడ్డలకుతప్ప మిగిలిన వారికి అవకాశాలు లేవు. అవి వ్యాపార కేంద్రాలుగ వర్ధిల్లుతున్నవనేది నగ్నసత్యం.

**రెండవ దశ:** ప్రాథమిక విద్య పోషలిస్టు దేశాలలోనేగాక, ఇతరపాశ్చాత్య దేశాలలోగూడ 8 సం.లుగఉన్నది. ఆ దేశాలలో ప్రీ స్కూలువిద్య అందరికీ అందింపబడిన తర్వాతనే, ప్రాథమిక విద్య 8 సం.ల కాలం నిర్ణయింపబడింది. ప్రీ స్కూలువిద్య అందింపనిమనదేశంలో ప్రాథమికవిద్య 7సం.లకు తగ్గించటం శోచనీయం.

**మూడవ దశ:** ఈ దశలో ప్రాధాన్యత వహించాల్సిన వృత్తి విద్యల సంగతి ఏ రాష్ట్ర ప్రభుత్వమూ పట్టించుకోవటంలేదు.

**నాల్గవదశ, +2 స్థాయి:** ఈదశను పాఠశాలలతో జతపరచాలని కమీషన్ సూచించింది. గ్రామీణ విద్యార్థులు తక్కువ ఖర్చుతో +2 స్థాయి విద్య పొందుటకు, వారు అంతవరకు పాఠశాలలలో నేర్చుకొన్న పద్ధతులలోనే విద్య నేర్చుకొనుటకు ఆ దశను పాఠశాలలతోనే జత పరచాలని ఉపాధ్యాయ సంఘాలు కూడా అభిప్రాయపడ్డాయి.

అనేక చర్చల అనంతరం +2 దశ ఒకేషనల్ విద్యకు ఒక పూర్తి దశనిచ్చేదిగాను, అపై ఉన్నత విద్యకు ప్రారంభ దశగాను ఉండాలని, ఆ దశను అనేక వృత్తి విద్యలకు తోడ్పడేట్టుగారూపొందిందాలని, ఈ దశలో విద్య జీవితాని కుపయోగించేదిగా, నిర్మాణయుక్తమైనదిగా, విస్తరణకు వీలయ్యేదిగా ఉండాలని ప్రగతిశీల ఉపాధ్యాయ, విద్యార్థి ఉద్యమాలు తెల్పినయ్. దానికున్న ప్రాధాన్యతబట్టి + 2 కోర్సు ప్రత్యేకంగా ఉండాలని, బోధనా పద్ధతులు మాత్రం పాఠశాలల పద్ధతులలోనే ఉండాలని కోరుతున్నాయి.

ఇది ఇలాఉండగా +2 స్థాయికి ఏర్పాటుచబడిన జూనియర్ కాలేజీలు త్రిశంకుస్వర్గాల స్థితిలో ఉన్నాయి. వాటిల్లో పనిచేసే అధ్యాపకులకు యు. జి. సి. స్కేళ్ళు వర్తింపజేయని విచక్షణ చూపబడుతున్నది. ఒకేషనల్ విద్యకు ఎంతో ప్రాధాన్యత గల ఈ దశ అచరణలో ఏ మార్పులేక విద్యాకమీషన్ సూచనతే వమ్ముచేయబడినయి.

**అయిదవదశ:** 3 సం.ల డిగ్రీ స్థాయి కొన్ని రాష్ట్రాలలో 2 సం. లుగా అమలులో ఉన్నది. దీనిలో కూడా ఏక విధానం లేదు.

—ఈ విధంగా కొఠారి కమీషన్ సూచనల్ని అమలు పరుస్తున్నామని ఓవైపు చెపుతూ ఆచరణలో మాత్రం మౌలికమైన మార్పులేక పది సంవత్సరాలనుండి యీ విధానం కొనసాగింపబడుతున్నది. ప్రజల్ని భ్రమల్లో ముంచుతున్నది. ఆ మౌలికమైన మార్పులకోసం ఉపాధ్యాయ ఉద్యమం తీవ్రంగా పోరాడాల్సివుంది.

ఇక 'పని అనుభవం'లో కొన్ని గమనింపదగిన విషయాలు తెలుసుకోవాల్సివుంది.

1. పాఠశాలల్లో కనీసం సెకండరీ దశనుండైనా, వర్క్‌షాప్ ఎర్పరచకుండా, వృత్తివిద్యలో ప్రవేశం కల్పించకుండా +2 స్థాయిలో వృత్తివిద్య గరపటం అంత ప్రయోజన కారిగా వుండదు. స్కూల్లో వర్క్‌షాపులు లేకుండా విద్యార్థుల్ని ప్రయివేట్ కంపెనీ వర్క్‌షాపుల్లోకి తర్ఫీదు కొరకు తీసుకుపోవటం వారి దయా ధర్మాలకు లోబరచినట్లువుతుంది. కాన సెకండరీ స్థాయిలో స్కూల్లోనే వర్క్‌షాపులుండాలి.

2. కొఠారి కమీషన్ పేర్కొన్న 49 వృత్తులలో చాల కొద్ది మాత్రమే నిత్యజీవితాని కుపయోగించేవి. కాన వాటిల్లో కూడ తగినంత మార్పు తీసుకురావాలి.

3. ప్రభుత్వం ప్రకటించిన హైయర్ సెకండరీ విద్యకు 'వృత్తి విద్యల అనుబంధం' అనే పుస్తకంలో జిల్లాల వారీగను, రాష్ట్రాల వారీగను ఆయా ప్రదేశాలలోని వారు పాల్గొనే అవకాశమున్న, పాల్గొనుచున్న వృత్తులు, వాటి అభివృద్ధికి గల సౌకర్యములు మొదలగు విషయాలపై సర్వేచేసి, వాటికను

'కత్తిరింపులు' ఆంధ్ర జ్యోతి 5-9-77

# విద్యా వ్యవస్థపై ఖమ్మంలో 7 వేల మంది ప్రతినిధుల చర్చ

కడచిన మూడు దశాబ్దాలుగా మన విద్యావిధానంమీద ప్రయోగాలు జరుగుతున్నాయి. కమీషన్ల మీద కమీషన్లు, నివేదికల మీద నివేదికలు వస్తున్నాయి. ధనాన్ని, కాలాన్ని, శ్రమను హరించిన ఈ నివేదికలలో ఉపయోగానికి వచ్చినవాటి కంటే బుట్టదాఖలయినవే ఎక్కువ. సమగ్రమైన పరిశోధనజరిపి ఉపయుక్తమైన సూచనలు చేసిన కొఠారి కమీషన్ సిఫారసులను సంపూర్ణంగా అమలుపరచడానికి నిధులు లేవు.

మంత్రులు, ప్రభుత్వాలు మారినప్పుడల్లా జరుగుతున్న మార్పులు, ప్రయోగాలు కేవలం కాగితాలమీద కాక జీవితాల మీద జరగుతున్నట్టివనే నిజాన్ని బాధ్యులైనవారు ఇప్పటికీ గుర్తించినట్టు లేదనే ఆవేదన ఇటీవల ఖమ్మం విద్యామహాసభలలో పాల్గొన్న విద్యావేత్తలందరి అభిప్రాయాలలోను ప్రతిధ్వనించింది.

విద్యా మహాసభలు రెండు రోజులపాటు ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యాన పెద్దఎత్తున జరిగాయి. రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి ఏడు వేల మంది ప్రతినిధులు, పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మాజీమంత్రి శ్రీ సత్యప్రియరాయ్ సభలను ప్రారంభిస్తూ "తెల్లవాళ్ళను వెళ్ళగొట్టినా దోపిడీకి మూలమైన వారి విద్యావ్యవస్థ మాత్రం అలాగే వుండిపోయింది. దేశప్రయోజనాలకు అనుగుణమైన, సామాజిక పరివర్తనకు సాధనంగా ఉపయోగపడే విద్యావిధానాన్ని రూపొందించుకోనంతవరకు మనకు ప్రగతి మరిలేదు" అని వక్కాణించారు.

తొలి రోజు ఉదయం ప్రారంభ సదస్సుకు యు. టి. యఫ్. ప్రెసిడెంటు శ్రీ కె నారాయణరావు అధ్యక్షత వహించారు. తమిళనాడు ఉపాధ్యాయ నాయకులు శ్రీమతి రాధా రుక్మిణి, పంజాబ్ ఉపాధ్యాయ నాయకులు, పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్‌రామ్ మాట్లాడారు.

ఆహ్వానసంఘం అధ్యక్షులు డాక్టరు యలమంచిలి రాధాకృష్ణమూర్తి ఉద్వేగపూరితంగా స్వాగతోపన్యాసం చేస్తూ, భావవిప్లవానికి, సమసమాజ స్థాపనకు దోహదం చేసే మతాతీత లౌకిక విద్యా విధానమే మనకు లక్ష్యంగా వుండవలెనన్నారు.

మధ్యాహ్నం విద్యాగోష్ఠికి శాసనమండలి సభ్యులు శ్రీ ఎం.జె. మాణిక్యారావు అధ్యక్షులు.

మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీపుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడుతూ 'బడికివెళ్ళే వయస్సులోనే పిల్లలు పొట్ట గడపడానికి కూలినాలి చేసుకోవలసిన స్థితిలో నిర్బంధ విద్యా చట్టాలు సఫలంకావు ముందు అందరికీ పనిని కల్పించాలి. 12 సంవత్సరాలవరకు పిల్లలకు ఒక్కమాతృ భాషలోనే విద్య గరపాలి, ఆ తరువాత మరొక భాషను ఐచ్ఛికంగా నేర్పాలి త్రిభాషా సూత్రం తలకుమించిన బరువు. దానిని తక్షణమే ఎత్తివేయాలి' అనిఅన్నారు.

మధ్యాహ్నం ప్రధాన చర్చనీయాంశం 10+2+3 విధానం. పలువురు దీనిపై ప్రసంగించారు. ఈ అంశంపై జరుగుతున్న వ్యాఖ్యలలో తప్ప విధానంలో కొత్త ఏమీలేదని, ఇది మన రాష్ట్రంలో ఇప్పటికే అమలులో వున్నదని వారు స్పష్టీకరించారు. ముగింపుసభలో కేంద్రవిద్యాశాఖ మంత్రి శ్రీ పి.సి. చుందర్ ప్రసంగించారు చిరకాలం ఉపాధ్యాయులుగా వున్న శ్రీ చుందర్ ఉపాధ్యాయులకు సన్నిహితంగా వచ్చి మాట్లాడమే తమకు ఇష్టం అని వేదిక దిగివచ్చి ఉపన్యసించారు.

విశ్వవిద్యాలయ స్థాయివరకు మాతృభాషలో బోధనను. దేశం అంతటికి ఒకే విద్యావిధానాన్ని ఆయన అంగీకరించలేదు. విద్యను రాష్ట్ర జాబితాలో చేర్చడానికి మాత్రం సముఖతను వ్యక్తపరిచారు.

ప్రాథమిక స్థాయిలోనే పిల్లలు బడిమాని వేయడానికి తల్లిదండ్రుల దారిద్ర్యమే కారణమని ఆయన అంగీకరించారు. వారు పాఠశాలలకు హాజరులేని స్థితిలో పాఠశాలలే వారివద్దకు వెళ్ళవలెనని ఆయన ఉద్బోధించారు.

దేశంలో 23 కోట్ల మంది యువజనులను అజ్ఞానాంధకారంలో వుంచి ఎవరో కొంతమంది మాత్రమే ఉన్నత డిగ్రీలను సంపాదించడం కూడా దోపిడీ కిందికే వస్తుందని శ్రీ చుందర్ అభిభాషించారు.

కేంద్ర మంత్రి ఆడంబరాలను అవలకు నెట్టి ఉపాధ్యాయులతో సహపంక్తి భోజనం చేశారు.

ఖమ్మం పట్టణంలో ఇంత పెద్దఎత్తున, ఇంత చక్కటి క్రమశిక్షణతో విద్యామహాసభలు జరగడం ఇదే ప్రథమం. అనుకున్న సంఖ్యకు మూడు రెట్లు ప్రతినిధులు వచ్చినా కార్యకర్తలు తొణుకు బెణుకు లేకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు.

— 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి, ఖమ్మం

---

గుణంగా ఆయా ప్రాంతాల పాఠశాలల్లో ఆయా వృత్తి విద్యా బోధన కల్పించాలి, అని నిర్దేశించింది. అయితే ఈ సర్వేలు ఎక్కడ ఎంతవరకు జరిగాయో మనకు తెలియదు.

మనకు తెలిసింది జనాభా లెక్కలు, ఓటర్ల నమోదు, పశుగణాల లెక్కలు లాంటి అరవచాకిరీ మాత్రమే.

4. కావల్సిన భౌతిక పరిస్థితులు కల్పించకుండా తగిన బోధకుల్ని తయారుచేసుకోకుండా వృత్తివిద్యల్ని అమలుజరుపుతున్నామని ప్రకటించటం మోసందప్ప ఆచరణలో సఫలమయ్యేది కాదు. •••

---

## సోవియట్‌లో విద్యాభివృద్ధి

1971-75ల మధ్య సోవియట్‌లో 70 లక్షల 60 వేల మంది బిడ్డలకు సరిపడే పాఠశాలలు స్థాపించారు. ప్రతి ఐదుగురి వ్యక్తులకు ఒక పాఠశాల ఉండేట్టు అక్కడ నిర్మింపబడ్డాయి. వారికొరకు 30 కోట్ల పాఠ్యగ్రంథాలు ముద్రింపబడ్డాయి.

1975 సెప్టెంబరుకు షుమారు ఒక లక్షా ఏభై వేలమంది యువ అధ్యాపకులు తమ శిక్షణకు పూర్తి చేశారు. వారిలో చాలామంది గ్రామీణ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం సోవియట్‌లో 4 కోట్ల 90 లక్షలమందికి విద్యార్థులకు విద్యగరపటానికి 25 లక్షల పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

# చెన్నుపాటి భవన నిధికి

## రు. 25,000 కేటాయింపు

### ఖమ్మం విద్యా మహాసభల ఆహ్వానసంఘ సమావేశ నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ద్వితీయ విద్యామహాసభల ఆహ్వానసంఘ సమావేశం 11-11-77న ఖమ్మం, గుమాస్తా సంఘ భవనంలో శ్రీ వై. రాధాకృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ జి లక్ష్మయ్య (అధ్యక్షులు, ఖమ్మం జిల్లాశాఖ) సమావేశ సందర్భాన్ని వివరించి నాయకుల్ని వేదిక పైకి ఆహ్వానించారు. అధ్యక్షులు మాట్లాడుతూ సభల్ని దిగ్విజయం చేయటానికి యు.టి.యఫ్ నిర్వహించిన పాత్రను కొనియాడారు. విద్యాగోష్ఠుల ద్వారా సామాన్య ఉపాధ్యాయుడికి కూడా నూతనోత్తేజం కలిగిందనీ, ఈ మహాసభ దిగ్విజయం గతంలో యు టి యఫ్ నిర్వహించిన పాత్రకు ఒక యోగ్యతా పత్రంగా భావిస్తున్నానని తమ తొలి పలుకుల్ని వినిపించారు.

పిదప శ్రీయుతులు ఎ. వెంకటస్వామి (ప్రధాన కార్యదర్శి) మైనేని (ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ) టి అంజిరెడ్డి (గుంటూరు) వి. సత్యనారాయణ (నల్గొండ) వి. సూర్యనారాయణరాజు (తూ॥ గో॥) కె. భద్రయ్య (వరంగల్) యమ్. నరహరి (హైదరాబాద్) డి. రామచంద్రయ్య) (ఖమ్మం) వి. సుబ్బారావు (ఆదిలాబాద్) యమ్. రామచంద్రరావు (యన్, యఫ్. ఐ.) బి. వెంకటేశ్వరరావు (అడ్వకేట్) కె, యల్. నరసింహారావు (రైతుసంఘం) ప్రభృతులు మహాసభల్ని దిగ్విజయంచేసిన కార్యకర్తల్ని, పెద్దల్ని, దాతల్ని జిల్లా ప్రజాసంఘాల్ని కొనియాడారు. శ్రీ వెంకటస్వామి మహాసభలజమాఖర్చుల్ని ప్రవేశపెడుతూ భవిష్యత్ ఉద్యమాభివృద్ధికి దోహదపడే చెన్నుపాటి భవన నిర్మాణావసరాన్ని విశదీకరించారు. మహాసభలకు 92 వేల పైగా వసూలయిందని, 47 వేల పైగా ఖర్చయిందని చెప్పి, మిగిలిన సొమ్ము చెన్నుపాటి భవననిధికి, ఇతర ఖాతాలకు జమ పెట్టవలసిందిగా తీర్మానం ప్రవేశపెట్టి, యు టి.యఫ్. నెలకొల్పిన సాంప్రదాయాన్ని వివరిస్తూ రాజమండ్రి మహాసభలలో కూడా 2 వేలు మిగిల్చి సంఘాభివృద్ధికి వినియోగింపగలిగేమని ఆ సుసాంప్రదాయాన్ని ఖమ్మం మహాసభలింకా ముందుకు తీసుకు పోయాయని ప్రస్తుతించారు. పిదప జమాఖర్చులు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

---

### అమెరికాలో నిరక్షరాస్యులు

అమెరికాలో అధికార పూర్వకంగా నమోదు చేయబడిన నిరక్షరాస్యులు 2 కోట్ల 30 లక్షలున్నారట! వారికి పొట్ట బొడిస్తే అక్షరమ్ముక్క రాదట!

### స్పెయిన్‌లో

14 సం॥లలోపు పిల్లలు 2 లక్షలకుపైగా స్పెయిన్‌లో నేడు వివిధ పనుల్లో వున్నారు. చైల్డ్ లేబర్ యాక్ట్ వున్నప్పటికీ ఇది జరుగుతున్నది. 1970 నాటికి వారిసంఖ్య లక్షాపన్నెండు వేలుకాగా ఇప్పుడది రెట్టింపయింది. ఇదే కాలంలో పయోజన నిరుద్యోగులసంఖ్య 5 రెట్లు పెరిగి 10 లక్షలను చేరుకొన్నది.

### ఆమోదించిన ఆర్థిక నివేదిక

#### జమలు

| | |
|---|---|
| ఖమ్మం సమితి | రు. 4, 752-00 |
| తిరుమలాయపాలెం సమితి | 7, 198-00 |
| మధిర సమితి | 9, 488-00 |
| కల్లూరు సమితి | 998-00 |
| అశ్వారావుపేట సమితి | 1, 389-00 |
| కొత్తగూడెం సమితి | 12, 844-00 |
| బూర్గంపాడు సమితి | 3, 500-00 |
| ఇల్లెందు సమితి | 2, 298-50 |
| భద్రాచలం సమితి | 3, 166-00 |
| కూనవరం సమితి | 537-00 |
| వి. ఆర్. పురం సమితి | 448-00 |
| ఖమ్మం టౌన్ | 6, 775-00 |
| ఖమ్మంజిల్లా మొత్తం | 53, 393-50 |
| ప్రకాశం జిల్లా | 4, 000-00 |
| పశ్చిమ గోదావరి జిల్లా | 3, 820-70 |
| తూర్పు గోదావరి జిల్లా | 3, 259-20 |
| కృష్ణా జిల్లా | 2, 881-40 |
| గుంటూరు జిల్లా | 2, 768-00 |
| నల్గొండ జిల్లా | 1, 050-00 |
| నెల్లూరు జిల్లా | 864-00 |
| వరంగల్ జిల్లా | 669-00 |
| చిత్తూరు జిల్లా | 500-00 |
| హైదరాబాద్ జిల్లా | 386-00 |
| మహబూబ్‌నగర్ జిల్లా | 230-00 |
| విశాఖ జిల్లా | 100-00 |
| మెదక్ జిల్లా | 70-00 |
| డెలిగేట్సు ఫీజు | 18, 050-00 |
| మొత్తం | 92, 041-80 |

#### ఖర్చులు

| | |
|---|---|
| ప్రయాణాలు | 9, 552-00 |
| భోజనాలు, అల్పాహారాలు | 21, 522-35 |
| ముద్రణ, స్టేషనరీ | 6, 991-87 |
| మహాసభల ఏర్పాట్లు | 2, 098-55 |
| ప్రచారం | 2, 781-10 |
| ఫొటోలు | 1, 119-00 |
| మైక్, కరెంటు | 879-00 |
| వసతి, అద్దెలు | 1, 508-50 |
| పోస్టేజి, ఫోనులు | 428-60 |
| ఇతరాలు | 546-45 |
| మొత్తం | 47, 427-92 |
| జిల్లాశాఖల ఖాతా | 18, 111-00 |
| రాష్ట్ర సంఘం ఖాతా | 1, 502-88 |
| చెన్నుపాటి భవననిధి ఖాతా | 25, 000-00 |
| మొత్తం | 92, 041-80 |

# గుసగుసలు

## అత్యవసర పరిస్థితి వదిలినా

### 'మీసా' విషావదలని విస్సన్నపేటసమితి బి.డి.ఓ.

ఉపాధ్యాయ సంఘాల, వాటి ప్రతినిధుల గుర్తించి, వారి విజ్ఞప్తులు స్వీకరించి, సమరస భావంతో చర్చించి, సమస్యల పరిష్కరించటం అధికారుల విధ్యుక్తధర్మం, కో-ఆర్డినేషన్ సమావేశాలకు చెందిన ప్రభుత్వాదేశాల ఉద్దేశ్యంకూడా అదే.

కాని కృష్ణాజిల్లా, విస్సన్నపేట సమితి బి.డి.ఓ. శ్రీ అజీజుద్దీన్ ఆ సమితికి వచ్చినప్పటినుండి ఉపాధ్యాయులయెడ, ఉపాధ్యాయ ప్రతినిధులయెడ కనీసమర్యాదకూడా పాటించకుండా వ్యవహరిస్తున్నారు. అది ఎమర్జన్సీ కాలంలో మితిమీరిందనుకొంటే ... ఎమర్జన్సీపోయినా శ్రీవారిని ఆ 'నిషా' మాత్రం వదల్లేదు.

మిడ్‌డే మీల్సుకు చెందిన సమితి కాంట్రిబ్యూషన్ గురించి చర్చిస్తున్న ప్రతినిధిని 'నీవుసమితి ఉపాధ్యాయుడివి కావు....నీకు అడిగే హక్కులేద'ని పెద్దగా కేకలువేస్తూ ఆవేశపడిపోవటం... దానిపై 'నేను ఉపాధ్యాయ ప్రతినిధిని, దీనికి సమితి ఉపాధ్యాయుడా....కాదా అనేప్రశ్న ఉదయించదు. కొంచెం ఆవేశం తగ్గించుకోవటం మంచిది' అని సంఘ ప్రతినిధి కోరటం, అంతట అగ్గిగుగ్గిలమైపోయి తనస్థాన విలువనుకూడా గమనింపక 'గెటౌట్! ఇంకా మాట్లాడితే 'మీసా'కింద అరెస్టు చేయిస్తా'నంటూ చిందులు తొక్కటం ...అనిషాకుఒఉదాహరణ.

సమితి జనతాపార్టీ విభాగం విస్సన్నపేట బి.డి.ఓ. అవినీతి చర్యలు అని ఒక కరపత్రం వేసింది. దానిలో ఈ సంవత్సరం ఆగస్టులోజరిగిన ఉపాధ్యాయుల బదిలీల్ని ఆసందర్భంలో బి.డి.ఒ అవినీతి చర్యల్ని రచ్చకీడ్వటం జరిగింది. అత్తమీది కోపం దుత్తమీద చూపినట్టు ఆ కోపమంతా శ్రీవారు ఉపాధ్యాయప్రతినిధులపైచూపటంజరుగుతున్నది. ఇంటర్వ్యూకూడా నిరాకరించటం జవానుచేత గెంటించే ప్రయత్నం చేయటం, డోంటాక్ అని సమన్వయ సమావేశాల్లో పిచ్చెత్తినట్టుఅరవటం శ్రీవారికి మామూలయింది.

సమన్వయ సమావేశాల్లో తమకు న్యాయం కలిగింపవలసిందిగాను, తమ హక్కుల్ని రక్షింపవలసిందిగాను కోరుతూ తమకు జరుగుతున్నఅవమానాన్ని పేర్కొంటూ సమితిసంఘంపై అధికారులకు రిపోర్టుచేసింది. ఎంక్వయిరీచేసి ఇటువంటి ఉన్మాద చర్యలు అరికట్టవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాం.

---

### సౌత్ ఆఫ్రికాలో

దక్షిణాఫ్రికాలో విద్యాహక్కును గూర్చి ప్రబోధిస్తూ ప్రప్రథమంగా తీయబడిన చలనచిత్రాన్ని (హాలాంగ్)అక్కడి శ్వేత దురహంకార ప్రభుత్వం నిషేధించింది. ఆ చలనచిత్రం జాతిద్వేషాన్ని రెచ్చగొడుతున్నదని, జాతిభద్రతకు అటంకపరుస్తున్నదని పరిపాలకులు ఆరోపించారు. ఆ చిత్ర నిర్మాత, దర్శకుడు కెంటీని అరెస్ట్ చేశారు.

## చెన్నుపాటి భవన నిధి

ఆఫీసుకు చేరిన మొత్తాలను ఇక ఈ శీర్షిక క్రింద ప్రకటించగలము. స॥

| | |
|---|---|
| ఖమ్మం మహాసభల ఆహ్వానసంఘం | రు. 25,000-00 |
| శ్రీమతి బి. ఘంటేశ్వరమ్మ, లక్ష్మీపురం, కృష్ణాజిల్లా | 116-00 |
| విద్యామహాసభకు వచ్చిన నెల్లూరుజిల్లా ప్రతినిధులు; శ్రీసి. హెచ్. లక్ష్మీనారాయణద్వారా | 132.00 |
| శ్రీ కె. నారాయణరావు, కనకదుర్గదంపతులు తురుమెళ్ళ, గుంటూరుజిల్లా | 116-00 |
| శ్రీ వి. విశ్వనాథం, కారెంపూడి, గుంటూరుజిల్లా | 50-00 |
| శ్రీమతి జి. హేమలత, కొలకలూరు, గుంటూరుజిల్లా | 100-00 |
| శ్రీ పి బి. ముత్తారావు, రాజమండ్రి, తూ గో.జిల్లా | 116-00 |
| శ్రీపి సత్యనారాయణ గారిద్వారా నల్గొండజిల్లా శాఖ | 250-00 |
| యన్.పి.వి. హైస్కూలు, నరసాయపాలెం ఉపాధ్యాయసంఘం, గుంటూరుజిల్లా | 58-00 |
| | 25,938-00 |

దాతలకు ధన్యవాదాలు!

---

## అత్యవసర పరిస్థితిలో జరిగిన అత్యాచారాలు

ఇండియాలో ఎమర్జన్సీవున్న రోజులలో ఒకసారి ఫిలిప్పీన్స్‌లో భారతరాయబారి ఆదేశ అధినేతను కలుసుకున్నాడు. మాటల సందర్భంలో ఫిలిప్పీన్స్‌లో కొత్తగా నిర్మిస్తున్న రోడ్లు ఎంతో ఉన్నత ప్రమాణాలతో చాలా బాగున్నాయని భారత రాయబారి వ్యాఖ్యానించారు. 'మా ఛీఫ్ ఇంజనీర్ సమర్థుడు, మేధావి అయిన భారతీయుడు నీతి నిజాయితీ, చిత్తశుద్ధి అతని అలంకారాలు. గొప్ప వ్యక్తిత్వం వున్న మనిషి' అని ఆ అధినేత చిరునవ్వుతో సమాధానమిచ్చారు.

ఈమాటలకు భారతరాయబారి హృదయం పులకించింది. ఆనందం, ఆవేశం, ఆత్మగౌరవం, కించిత్తు గర్వం అయన ముఖంలో విద్యుత్ కాంతిలా మెరిశాయి.

నిజాయితీ, తెలివి సమ్మిళితమైవున్న ఈభారత ఇంజనీర్ ఎవరు? అతని గురించి తెలుసుకోవాలన్న కుతూహలం రాయబారిలో హెచ్చింది. వారినీ వీరినీ విచారించి తెలుసుకోగా ఆయనకు తెలిసిన విశేషాలు అయనను దిగ్భ్రాంతుడ్ని చేశాయి.

ఈ ఇంజనీర్ ఇండియాలో దక్షిణ రాష్ట్రాలకు చెందినవాడట పైకికనిపించని ఏకారణాల ఫలితమో తెలియదు కాని వయోపరిమితి నిండకుండానే ఆయనను నిర్బంధంగా పదవీ విరమణ చేయించారట. వయోభారం లేదు. అందువల్ల పనిచేయగల ఉత్సాహం ఇంకా నశించలేదు. పని లేకపోవడమే అతనికి మరింత ఇబ్బంది వ్యవహారంగా మారింది. అందువల్ల తన సామర్థ్యం నిరూపించుకోవడానికి అవకాశం వున్న చోటుకు వెళ్లాడు. నిజాయితీ, శక్తి, సామర్థ్యాలు చూపి తనకు పనిని

# ప్రశ్నోత్తరాలు

## శ్రీ యస్ వి. కె. మూర్తి, నేదునూరు, తూ॥ గో॥ జిల్లా

ప్రశ్న : పదిహేను సంవత్సరముల సర్వీసుగలిగి, స్పెషల్ లాంగ్వేజితో బి.ఏ. ప్యాసైన ఒకసమితి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు ట్రయినింగుకావి, 'ఓరియంటల్ టైటిల్ హోల్డరు, ఉభయులు పండిట్ పోస్టునకు జిల్లా పరిషత్‌నకు దరఖాస్తులు పంపినప్పుడు, వీరిరువురిలో యెవరికి ప్రిఫరెన్సుయిచ్చి జిల్లాపరిషత్ పోస్టింగు యివ్వాలి ? సర్వీసు గల సెకండరీగ్రేడ్ టీచరునువదిలి, ఫ్రెష్‌క్యాండిడేటయిన ఓరియంటల్ టైటిల్ హోల్డరును నియమించినప్పుడు యెవరికి అపీలు చేయాలి ? వివరించండి.

జవాబు: జి ఓ యం.యస్. నెం. 417 పంచాయితీరాజ్ (సమితి II) తే 1-4-1965 లోని ఆదేశము మేరకు సమితిలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయునకు ప్రిఫరెన్సు యిచ్చి, జిల్లా పరిషత్ ప్రమోషను చేయవలసి యుంటుంది. అందుకు భిన్నముగా జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ స్కూలు ఎడ్యుకేషన్ డైరక్టరుగారికి న్యాయసిద్ధి కొరకు అపీలుచేయుట జరుగవలసి యుండును.

## శ్రీ యల్. పాపిరాజు, కందికుప్ప, తూ.గో. జిల్లా

ప్రశ్న: నేను తే 19-10-1951 న సర్వీసులో ప్రవేశించి తే 30-6-1977న సర్వీసు నుండి రిటైరు అయినాను. మొత్తం సర్వీసు 25 సం॥ల 6 నెలల ఆరురోజులు మాత్రం. ఇందులో తే 19-2-1951 నుండి తే 31-10-1952 వరకునుగల 10 నెలల ఆరు రోజులు టెంపరరీ సర్వీసు అయియున్నది. ఈ టెంపరరీ సర్వీసును పెన్షను లెక్కించుటకు అర్హతగల సర్వీసుగా పరిగణించుటకు అవకాశమున్నదా ? తెలియజేయండి.

జవాబు : అవును. అవకాశమున్నది డి జి.యం.యస్. నెం. 3372 ఎడ్యుకేషన్ ది. 1-10-1961 ద్వారా కమ్యూనికేటు చేయబడిన సెక్షన్ రూల్సు 3 వ చాప్టరు, 4 వ రూలులో "In computing the lengh of service for calculation of Pension and Gratuity, temporary, officiating and permanent service shall bereckoned as qualifying service" అనియున్న ఆదేశమును పరిశీలించండి.

ప్రశ్న : పై ప్రశ్నలో నేను తెలియజేసినట్లుగా నాకు రిటైరుమెంటు తేదినాటికి 25 సం॥ల 6 నెలల 6 రోజుల సర్వీసు మాత్రం యున్నది. దానికి వెయిటేజి యిచ్చి 30సంవత్సరముల సర్వీసుగా పరిగణించి నాకు పెన్షను సదుపాయము కలిగించుటకు అవకాశము గలదా?

జవాబు : అందరికిని అటువంటి అవకాశము లేదుగాని, 25 సం॥ల వయస్సు దాటినపిదప సర్వీసులో ప్రవేశించిన వారికి మాత్రం అట్టివెయిటేజి సౌకర్యముంది. జి.ఓ యం.యస్. నెం. 179 ఫైనాన్సు మరియు ప్లానింగు డిపార్టుమెంటు తేదీ 3-5-1976లో "Government have decided that in all cases where an employ has entered Government service after the age of 25 years and where he has menimum qualifying service of 25 years but does not have qualifying service of 30 years at the time of superannuation at the age of 55 years waightage of service will be allowed for the purpose of pensionary benefit up to amaximum of 5 years" అనియున్న ఆదేశమును పరిశీలించి, మీరు 25 సంవత్సరముల వయస్సు దాటిన పిదప సర్వీసులో ప్రవేశించిన యెడల ఈ సదుపాయమును పొందండి.

## శ్రీ కె. రాములు, గౌరిదేవిపేట, ఖమ్మంజిల్లా

ప్రశ్న : సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు, సెలక్షను గ్రేడ్‌కు అర్హతగలిగి ప్రమోషను పొందుటకు, కనీస సర్వీసు యెంత ఉండాలి ?

జవాబు : కనీస సర్వీసు షరతులేదుగాని, యిందుకు సంబంధించిన రూల్సులో ప్రీరివైజుడు స్కేలు రూ. 96-200లో రూ. 200ల గరిష్ట వేతనము చేరుకోవాలను షరతుండెడిది. కాని 1974 సం॥ రివైజుడు స్కేళ్ళలో, సెలెక్షన్ గ్రేడు పోస్టులకు 'స్పెషల్ కేటగిరి' పోస్టులని పేరుపెట్టి, ఈ పోస్టులలోనికి ప్రమోషన్లకు గరిష్ట వేతనం పొందాలను షరతును తగ్గించుట వలన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు, సీనియారిటీ - కమ్ - మెరిట్ ప్రాతిపదికమీద మాత్రమే యీ స్పెషల్ కేటగిరి పోస్టులకు ప్రమోషను పొందుటకు అర్హతకలిగియున్నారు.

ప్రశ్న : బి యిడి. ఉపాధ్యాయులు సెలక్షను గ్రేడుకు అర్హత గలిగి ప్రమోషను పొందుటకు కనీస సర్వీసు షరతు ఉన్నదా? వివరించండి.

జవాబు ; అవును ఉన్నది. బి. యిడి. క్యాడరులో 7 సంవత్సరము రెగ్యులరు సర్వీసునకు తగ్గకుండా ఉండాలను నది ఆ షరతు. B.Ed Assistant should put in a regular service of not less than 7 years in the B. Ed cadre after acquiring the required qualifications so as to make him eligible for consideration for Promotion to grade I అని జి. ఓ. యమ్. యస్. నెం. 968 ఎడ్యుకేషన్ తే 8-10-73 ద్వారా కమ్యూనికేటు చేయబడిన యిందుకు సంబంధించిన రూల్సు 2వ భాగము 1వ నిబంధనలో యున్న ఆదేశమును పరిశీలించండి.

---

కల్పించుకోవడమేకాక దేశానికి ప్రతిష్ట పెంచుతున్నాడు.

ఈ వివరాలన్ని విన్న రాయబారి కళ్ళలో సంతోష జలధులు, అభిమానం పొంగులు తగ్గి సిగ్గు, బిడియం చోటు చేసుకున్నాయి. నేరం చేసినట్టుగా తలనేలలోకి కుంగిపోయింది.

అత్యయిక పరిస్థితి పేరుతో అధికారం విశృంఖలంగా, భయంకరంగా రాజ్యమేలిన కాలంనాటి 'కథ' ఇది. ఆనాడు మంచికి, చెడుకి మధ్య నీతికి జాయితీలకు, అవినీతి, అక్రమ విధానాలకు మధ్య సమర్థత అసమర్థతల మధ్య తేడా తెలుసు కోగల విచక్షణా జ్ఞానం కూడా లేకుండా అసమర్థతకు పట్టం కట్టి, సమర్థులను విసిరివేసిన 'అసాధారణ సంఘటనలు' అనేకం జరిగాయి. అందులో ఇది ఒకటి. (ఈనాడు సౌజన్యంతో)

స్థాపితం: 1939 సం॥ ఫోన్లు: 73467, 77052

# లక్ష్మీ జనరల్ స్టోర్సు

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

నాణ్యము, మన్నిక, గ్యారంటీ రంగులుగల అన్నిరకముల వస్త్రములను మాత్రమే సరసమైన ధరలకు సప్లయి చేయుటలో ఆంధ్రదేశమునందు ప్రఖ్యాతి చెందిన ఏకైక సంస్థ.

గ్యారంటీ రంగులు నాణ్యమైన అసలు వెండి బంగారు జరితో తయారు చేయబడిన డీలక్సు అండ్ స్పెషల్ క్వాలిటీ కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, ఆరణి పట్టుచీరలు, 100% టెరిలిన్, టెరికాటన్ దిగ్విజయ ఉలెన్ మిల్సు టెరీన్, టెరిపూల్ షర్టింగులు, కోటింగులు సప్లయి మా ప్రత్యేకత ఓ. సి యం. మిల్సు.

తక్కువ ధరలను చూచి నకిలి రకములనుకొని మోసపోకండి. నేత చీరెలు రంగు పోయినచో వాపసు

## లక్ష్మీ డిపార్టుమెంటు స్టోరు

ఫోన్ : 75033

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

అత్యుత్తమమైన ఆహారపదార్థములను సేకరించి పరిశుభ్రముగాబాగుచేయించి ప్రజానీకమునకు సప్లయిచేయవలెననే మహదాశయముతో ప్రారంభింపబడి ప్రజల మన్ననలను పొందుతూ దిగ్విజయంగా నిర్వహించబడుచున్న ఆంధ్రదేశమునందలి మొట్టమొదటి డిపార్టుమెంటుస్టోర్.

నాణ్యమైన వస్త్రములు, పట్టుచీరెలు, టెరిలిన్స్ టాయిలెట్లు, ఫ్యాన్సీ సామానులు వగైరా లభించును.

నాణ్యతకు, నమ్మికకు, శుభ్రతకు ప్రఖ్యాతి చెందినది. విజయవాడ వచ్చినప్పుడు తప్పక మా షాపునకు దయచేయండి.

## లక్ష్మీ షో రూమ్

ఫోన్ : 77055

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయపాడ-2

ఆంధ్రదేశములో మిక్కిలి పెద్దదైన ప్రత్యేక అధునిక బిన్నీ బట్టల షాపు

నాణ్యములో, మన్నికలో, రంగుల గ్యారంటీలో ధర సరసత్వములో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అన్నిరకముల బిన్నీ వస్త్రములు మావద్ద కోకొల్లలుగా మిల్లువారి చేతను, ప్రభుత్వమువారి చేతను నిర్ణయింపబడిన కంట్రోలు ధరలకు లభించును.

స్కూలు పిల్లల యూనిఫారములకు కావలసిన అన్ని రకముల వస్త్రములను లభించును,

కాకిడ్రిల్లు, బ్లూడ్రిల్లు తెలుపుడ్రిల్లు రకముల స్టాఫ్ యూనిఫారముల నిమిత్తము పెద్ద మొత్తములు సప్లయి చేయగలము.

## లక్ష్మీ సిల్కు హౌస్

రామచంద్రారావురోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ.

విజయవాడ గవర్నరుపేట తూర్పు ప్రాంతవాసులకు అందుబాటులో వుండుటకే భారీ ఎత్తున నూతనముగా ప్రారంభింపబడిన అధునిక ఫాషన్ వస్త్రవములషాపు, అన్నిరకముల నాణ్యమైన, గ్యారంటీ కల మిల్లు చేనేత, సిల్కు, టెరిలిన్, పోలియస్టర్, వులెన్, టెరిపూల్ వస్త్రములు రిటైలుగాను, హోల్ సేల్ గాను సరసమైన ధరలకులభించును.

## M/s. శిష్టా లక్ష్మీపతిశాస్త్రి (ఫరం)

ఫోన్ : 77052 Extn.

లక్ష్మీ జనరల్ స్టోర్సు మేడమీద 2 వ అంతస్థులో

బ్రాంచి: కాంగ్రెసు ఆఫీసురోడ్డు, విజయవాడ-2

మా వద్ద స్త్రీల డ్రెస్ మెటీరియల్ రకములు, రూబియా లాన్స్, ప్రింటు లాన్సు, చికెన్ వుల్ వాయిల్స్ సెల్ఫ్ డిజైనులుగల చికెన్ లాన్సు, పిల్లల రెడీమేడ్ గౌన్లు, ఫ్రాకులు, బాబా సూట్లు, గ్లాస్కో మల్లులు—గ్యారంటీ రంగులు కలవి సరసమైన ధరలకు లభించును.

పిల్లల స్కూలు యూనిఫారము బట్టలు అన్ని స్కూళ్ళవి విరివిగా లభించును.




# ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఒక నెలజీతం బోనస్‌గా ఇవ్వాలి!

## యు.టి.యఫ్. కార్యవర్గ తీర్మానం.

యు.టి.యఫ్. కార్యవర్గ సమావేశం ఖమ్మం గుమాస్తా సంఘ కార్యాలయంలో 13-11-77న శ్రీ కె. నారాయణరావు గారి అధ్యక్షతన జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి రాష్ట్రసంఘం సమస్యలపై చేసిన కృషి ఫేష్టా సమావేశ వివరాలు, కాంపెయిన్ను, మహాసభల జమాఖర్చులు వివరించారు. మహాసభలకు రు. 92 వేలు వసూలుకావటం అపూర్వమని, దానినుండి ఖర్చులు 47 వేలు పోగా మిగిలిన 44 వేలకు పైగా వున్న దానిలో చెన్నుపాటి భవనానికి 25 వేలు, జిల్లా శాఖలకు 18 వేలు, రాష్ట్ర శాఖకు 1½ వేలు కేటాయించి ఆహ్వానసంఘ ఆమోదం పొందిన వివరాలు తెల్పారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘ శాఖలు వివిధ జిల్లాల్లో సాగించిన ప్రత్యక్ష చర్యా కార్యక్రమాలు వివరించారు. పిదప శ్రీ యం. వెంకటరత్నం పత్రికా నివేదిక ప్రవేశపెడుతూ క్యాంపెయిన్లను దిగ్విజయం చేయాల్సిన అవసరాన్ని తెల్పారు.

నివేదికలపై జరిగిన చర్చల్లో శ్రీయుతులు టి. అంజిరెడ్డి, డి. రామిరెడ్డి, యం. ఏసురత్నం, యన్. రామకోటేశ్వరరావు, యస్. ఆర్. పోలిసెట్టి, వి. సూర్యనారాయణరాజు, కె. తిరుపాలు, వి. సుబ్బారావు, జి.మల్లయ్య, పి. కృష్ణమూర్తి, పి. సత్యనారాయణ, పి. చక్రపాణి, ఆర్. పురుషోత్తంరావు, వి.భాస్కరశర్మ ప్రభృతులు పాల్గొని వివిధ సూచనలుచేశారు,

శ్రీ డి. రామిరెడ్డి (కార్యదర్శి) సభ్యత్వం 30 వేలు, పత్రికలు 3వేలు, భవననిధి 50 వేలు కోటాలుగాగల మూడు క్యాంపెయిన్లను ప్రవేశపెట్టి వాటిని దిగ్విజయం చేయవలసిందిగా ఉద్బోధించారు.

**చెన్నుపాటి వర్ధంతి సభలు :** శ్రీ యన్. సీతారామాచారి అమరజీవి చెన్నుపాటి 9వ వర్ధంతి సభల్ని రాష్ట్రవ్యాప్తంగా డిశంబరు 9 నుండి 18 వరకు జరపాలని తీర్మానం ప్రవేశపెట్టారు.

శ్రీ జి. లక్ష్మయ్య (ఉపాధ్యక్షులు)రానున్న తెలంగాణా ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికల్ని గురించి రిపోర్టు ప్రవేశపెట్టారు.

శ్రీ కె. నారాయణరావు (అధ్యక్షులు) ఫేష్టో-ప్రత్యక్ష చర్యల కార్యకలాపాల గురించి నివేదిక సమర్పించారు.

చర్చల అనంతరం నివేదికలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి. పిదప సమావేశం యీ క్రింది తీర్మానాలు చేసింది.

(1) పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు, ఇతర ఉద్యోగులకు ఒకనెల జీతం బోనసుగా యిచ్చినందుకు అభివందనలు తెల్పుతున్నాము. (2) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఒకనెల జీతం బోనస్‌గా ఇవ్వాలి. (3) పెరిగిన జీవన వ్యయసూచి ప్రకారం వెంటనే కరువు భత్యాన్ని పెంచవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాం. (4) ఉపాధ్యాయులు గ్రామప్రాంతాలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పనిచేస్తున్నందున వారికి 'రూరల్ అలవెన్స్' ఇవ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాం. (5) ఉపాధ్యాయులకు రిటైర్‌మెంటు వయసు వెంటనే 60సం.లకు పెంచవలసిందిగా కోరుతున్నాం. (6) విద్యాభివృద్ధికి గొడ్డలిపెట్టయిన పెంచిన ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:50 నుండి వెంటనే 1:20కి తగ్గించవలసిందిగా కోరుతున్నాం. (7) ప్రతి 5 సంవత్సరాలకు పే కమిటీ నియమించాలనే కొఠారి కమిషన్ రికమెండేషన్ ప్రకారం, వెంటనే పూర్తి అర్హతలుగల పే కమిటీని నియమించాలని కోరుతున్నాం.

తీర్మానాలు ఆమోదించిన పిదప శ్రీ వి. మల్లిఖార్జునరావు (ఖమ్మం జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి)వందనసమర్పణ చేశారు.

పై కార్యవర్గ సమావేశానికి ఖమ్మం జిల్లా శాఖ ఆతిధ్యమిచ్చి చక్కని ఏర్పాట్లుచేసి మహాసభల సమీక్షకు, సమస్యలపై చైతన్యానికి, భావికార్యక్రమానికి వీలుగా తోడ్పడినందుకు చివరికి రాష్ట్ర సంఘ అధ్యక్షులు అభినందించారు.

# రాజధానిలో రాయబారాలు

రాష్ట్ర యు.టి.యఫ్. పక్షాన హైదరాబాద్‌లో అక్టోబరు 31 న వివిధ ప్రభుత్వ అధికారుల్ని కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై మెమోరాండాలు ఇచ్చి చర్చించటం జరిగింది.

విద్యాశాఖ మంత్రిగారిని కలిసి విజయవాడ, చిట్టినగర్ ఉపాధ్యాయుల 7 మాసాల జీతాలు వెంటనే చెల్లించాలని, వరంగల్, జిల్లాలో 1975 తర్వాత అపాయింట్‌మెంట్ అయిన వారికి 21 నెలల నుండి ఇవ్వాల్సిన జీతాలు వెంటనే ఇవ్వాలని కోరటం జరిగింది. వెంటనే తగు ఉత్తర్వు లివ్వగలమని మంత్రి గారు తెల్పారు.

అల్లేపాఠశాలా విద్యాడైరెక్టర్ గారినికలిసి పైసమస్యలే గాక పెదఅవుటపల్లి సెంట్ జార్జిగరల్స్ హైస్కూలు పోస్టుల గ్రాంటు ఇన్‌ఎయిడ్‌గా అడ్మిట్ చేయాలని, కృష్ణాజిల్లా సి.బి.సి. యన్.సి. మిషన్ పాఠశాల టీచర్లకు డైరెక్టు పేమెంట్ ఇవ్వాలని, ఖమ్మం జిల్లా సుజాత నగర్ శ్రీ బి. లక్ష్మయ్య కంపల్సరీ వెయిటింగ్ పీరియడు ఆన్‌డ్యూటీగా పరిగణించాలని, దుమ్ముగూడెం శ్రీ యం. మూర్తిరెడ్డి సస్పెన్షన్ కాలపు పూర్తిజీతం చెల్లించాలని, తూ॥గో॥జిల్లా కొమరగిరిపట్నం శ్రీ యం.మల్లయ్య గారి సీనియారిటీ అప్పీలుపై వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని, విశాఖజిల్లా నక్కపల్లి సమితి శ్రీ పి. పైడిరాజు అప్పీలుపై వెంటనే ఆర్డర్లు ఇవ్వాలని కోరటం జరిగింది.

చిట్టినగర్ టీచర్లు జీతాలపై వెంటనే డి. యి. ఓ. కు

ఉత్తర్వులు ఇస్తామని, సి. బి. యస్. సి. పాఠశాలకు డైరెక్టు పేమెంట్‌కు ఆర్డర్లు ఇచ్చామని ఇతర సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని అన్నారు.

ప్రభుత్వ పరీక్షల కమిషనర్‌కు టి.యస్.యల్.సి సెకండరీ గ్రేడ్ పరీక్షలకు మరి రెండు అవకాశాలు యివ్వాలని, వారికి మార్కులకన్సెషన్ ఇవ్వాలని, తూ.గో.జిల్లా, కాజులూరు. శ్రీ యస్. సత్యనారాయణ పేరు మార్పు వెంటనే చేయించి పంపాలని కోరటం జరిగింది.

అక్కౌంటెంట్ జనరల్‌గారిని కలిసి రిటైర్ ఉపాధ్యాయులను పెన్షనతోపాటు గ్రాట్యుటీ చెల్లించాలని, 1976 అక్టోబరులో పెంచిన డి.ఎ. చెల్లించాలని, మినిమం పెన్షన్ రు45/-లు ఇవ్వాలని కోరటం జరిగింది.

బోనస్ చెల్లింపనట్లు డి. యి. ఓ. ల నుండి సర్టిఫికెట్స్ రానిదే గ్రాట్యుటీ ఇవ్వలేమని, అట్టి సర్టిఫికెట్లు లేనివారు 800 మంది ఉన్నారని తెల్పిరి. పెంచిన డి.ఎ. మినిమం పెన్షన్ రు. 45/లు ఇవ్వవలసిందిగా ఉత్తర్వులు ఇస్తున్నామని కూడా అన్నారు.

రాయబారవర్గంలో శాసన మండలి సభ్యులు శ్రీ యం. మాధవరావు, యు టి.యఫ్. అధ్యక్షులుశ్రీ కె నారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ జి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి, కార్యదర్శి శ్రీ ఎం.నరహరిగార్లు పాల్గొన్నారు.

పై రాయబార ఫలితంగా నల్గొండ జిల్లా టీచర్లకు జీతాలు ఇవ్వవలసిందిగాను చిట్టినగర్ ఉపాధ్యాయులకుడైరెక్టు పేమెంట్ ఇవ్వవలసిందిగాను ఉత్తర్వు లివ్వటం జరిగింది.

## ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరుపట్ల ఫేప్టో తీవ్రనిరసన

ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ఫెడరల్ కౌన్సిల్ సమావేశాలు హైదరాబాద్‌లో అక్టోబరు 30, 31 తేదీల్లో జరిగాయి. వాటికి శ్రీ వి. విజయరామరాజు, శ్రీ కె. నారాయణరావు, శ్రీ యం బాల కృష్ణమ్మగారు ఆయా సందర్భాల్లో అధ్యక్షత వహించారు.

మొదట కన్వీనర్ శ్రీ ఎ. శ్యామసుందరరావు ఫేప్టో కార్యకలాపాలపై రిపోర్టు ఇచ్చారు. ఇతర సభ్యులతోపాటు యు.టి.యఫ్. పక్షాన చర్చలో శ్రీయుతులు ఎ. వెంకటస్వామి యం: మాధవరావు(యం.యల్.సి )గార్లు పాల్గొన్నారు. పిదప క్లాజువారీ చర్చల తర్వాత నిబంధనావళి ఆమోదింపబడింది.

రెండవ రోజు ఉపాధ్యాయుల సమస్యా పరిష్కారానికి డిశంబరులో ప్రత్యక్ష కార్యక్రమం చేపట్టుట గురించి చర్చింపబడింది. డిశంబరు 2న నల్లబ్యాడ్జీలు ధరించాలని, 9న హైదరాబాదులో ప్రదర్శనలు జరపాలని నిర్ణయింపబడింది. సమస్యలు తయారు చేసిన ప్రభుత్వానికి నోటీసు ఇవ్వటానికి సబ్ కమిటీ


ఉపాధ్యాయ మిత్రులకు శుభాకాంక్షలు



బయట మీరు పంచే
చదువుల విలువల్లో
బడి పిల్లల భవిష్యత్తు భద్రం!

ఇంట మీరుంచే
జీవిత బీమా వెలుగుల్లో
మీ పిల్లల భవిష్యత్తు భద్రం!

వడ్డి బాబూరావు,

యల్.ఐ.సి. ఏజంట్, డివిజల్ మేనేజర్స్ క్లబ్ మెంబరు

ఫోన్ : 795, పోస్టు బాక్సు నెం : 57

7-301, గొడుగుపేట, మచిలీపట్టణం-521001

# సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష చర్యల కార్యక్రమం చేపట్టాలని

## ఖమ్మం జిల్లా యు.టి.యఫ్. కార్యవర్గం నిర్ణయం

ఖమ్మం జిల్లాశాఖ కార్యవర్గ సమావేశం 12-11-77 న శ్రీ జి. లక్ష్మయ్యగారి అధ్యక్షతన ఖమ్మంలో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీవి. మల్లిఖార్జునరావు కృషి రిపోర్టు ప్రవేశపెట్టేరు.

శ్రీయుతులు సి. హెచ్. రోశయ్య, డి. రామచంద్రయ్య, యన్. సత్యనారాయణ, సి. హెచ్. రాజారావు, ఆర్. పురుషోత్తంరావు, కె. కృష్ణయ్య, వి. సుదర్శనశాస్త్రి, వి. సీతారామయ్య, హరనాధ్, ఆర్. రాఘవయ్యగార్లు చర్చల్లో పాల్గొని జిల్లా పరిషత్‌లో సమస్యల పరిష్కారానికి సాచివేత జరుగుతున్నదని, సమన్వయ సమావేశాల్లో ఆమోదించిన సమస్యలు గూడ నెలల పర్యంతం పరిష్కారం గావటంలేదని, బదిలీలలో అక్రమాలు జరిగాయని, వివిధ సమస్యల్ని సభ్యుల దృష్టికి తెస్తూ పరిష్కారానికి పోరాటు కార్యక్రమమే మార్గమని సూచించారు. ఇతర సంఘాలతో సంప్రదించి ప్రత్యక్ష చర్యలు కార్యక్రమాన్ని రూపొందించేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

---

వేయబడింది.

పిదప 'స్థానిక బి. కె. డి. హైస్కూలు ఉపాధ్యాయులు సాగిస్తున్న నిరాహారదీక్ష విరమింపజేయటానికి జోక్యంచేసుకోవలసిందిగా ఫేప్టో పక్షాన ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్ళగా ఆయన ప్రవర్తించిన తీరుపట్ల సమావేశం తీవ్ర నిరసన తెల్పింది.

పే అనామలీస్ వెంటనే సరిదిద్దాలని, పూర్తి అర్హతలుగల పే కమిటీని నియమించాలని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి వెంటనే తగ్గించాలని, టూర్లెట్లు నిర్ణయించిన ప్రభుత్వ వైఖరికి నిరసన తెల్పుతూ వెంటనే అవి రద్దుచేయాలని, రిటైర్‌మెంట్ వయసు 60సం.లకు పెంచాలని తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

## జిల్లాకలెక్టరుగారి హామీమేరకు ప్రకాశంజిల్లాలో రిలేనిరాహారదీక్ష విరమణ

ప్రకాశంజిల్లా, ఉపాధ్యాయసంఘాల సంయుక్త కార్యాచరణసమితి ఆధ్వర్యాన జిల్లాలో వివిధ మేనేజిమెంట్ల క్రింద పనిచేస్తున్న ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఒంగోలులో జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట 14-10-77న బ్రహ్మాండంగా ధర్నాచేయటం, 15వ తేదీనుండి రిలేనిరాహారదీక్షలు సాగించటం పాఠకులకు అవగతమే. ఆ పిదప 17-10-77న జిల్లాకలెక్టర్, డి.యి.ఓ. జిల్లాపరిషత్ విద్యాశాఖాధికారిగారలతో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు శ్రీ కె.నారాయణరావు(అధ్యక్షులు, యు టి యఫ్.) శ్రీ యమ్. మాధవరావు (యమ్.యల్ సి ) శ్రీ యన్. రామకృష్ణయ్య (ప్రధాన కార్యదర్శి, ఎ.పి టి.యఫ్.) కార్యాచరణ సమితి సభ్యులు శ్రీ డి. రామిరెడ్డి (యు.టి.యఫ్.), శ్రీ ఆర్. సీతారామారావు, (ఎ.పి.టి.యఫ్.), శ్రీ పి. సామియల్ (ఎ.పి. యు.టి.యఫ్.)గార్లు చర్చలు జరిపారు. పర్యవసానంగా జిల్లా కలెక్టర్‌గారు ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలనన్నింటిని తక్షణమే పరిష్కరింప జేస్తానని యిచ్చిన హామీమేరకు 18-10-77 సాయంత్రం ఉపాధ్యాయులు రిలేనిరాహారదీక్షలు విరమించటం జరిగింది.

## ఉదయగిరి సమితిలో అధికారులు హామీల నమలు జరపని దుస్థితి

నెల్లూరు జిల్లా, ఉదయగిరి సమితిలో ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి 3-5-77 న ప్రత్యక్షచర్య నోటీసు ఇచ్చి, స్పెషల్ ఆఫీసర్‌గారి జోక్యంతో వారిచ్చిన హామీలు పురస్కరించుకొని ఆందోళన విరమించుకోవటం జరిగింది.

కాని 5 నెలలైనా ఆ సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే వున్నాయి. పైగా ప్రతినెలా జరుపుతున్న సమన్వయ సమావేశాల నాటినుండి నేటివరకు జరుపలేదు. నెలలువారీ జీతం రాకపోగా జీతాలు చేతికందేసరికి పదో తారీఖు దాటుతున్నది. మార్చినుండి నేటివరకు ఇంక్రిమెంట్లు మంజూరు కాలేదు. ఓటర్ల లిస్టు తయారు చేసిన లీవు క్రెడిట్ చేయలేదు 2వ వాయిదా సి డి. చెల్లింపలేదు, స్పెషల్ఆఫీసరుగారి జోక్యం పిదప కూడా ఈ విధమైన జాప్యంజరగటంతో సమితి టీచర్లలో ఉద్రిక్తత, అశాంతి వ్యాపించింది. ప్రత్యక్షచర్య తప్ప సమస్యా పరిష్కారానికి మార్గాంతరం లేదని భావించి దానికి సిద్ధపడుతున్నారు,

**కోడుమూరు సమితి:** కర్నూలు జిల్లా, కోడుమూరు సమితి యు.టి.యఫ్ కౌన్సిల్ సమావేశం 4-10-77 న కర్నూలులో శ్రీ జి. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా యు.టి.యఫ్. అధ్యక్షులు శ్రీ కె. కర్రెన్న, శ్రీ బి.కృష్ణారెడ్డి, సమితిశాఖ కార్యదర్శి శ్రీ అబ్దుల్ అజీజ్‌గార్లు రాష్ట్ర, జిల్లా, సమితి, స్థాయిల్లో సంఘ కృషిని వివరించి మరింత సంఘటితం కావలిసిన అవసరాన్ని నొక్కి చెప్పేరు. పిదప సమితి సంఘానికి అధ్యక్షులుగా శ్రీ ఎ. చెన్నకేశవరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ యన్. మాణిక్యశర్మ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి. అబ్దుల్ అజీజ్, కార్యదర్శులుగా శ్రీ యమ్. తిమ్మన్న శ్రీ బి. కృష్ణారెడ్డిగార్లు మరి 15 మంది కార్యవర్గ సభ్యులు, 6 మందితో ఆడిట్ కమిటీ ఎన్నికయింది. చివరికి 1968 - 70 లో మినహాయించిన 50 శాతం మరియు 25 శాతం డి. ఎ. ను వడ్డీతోసహా పి.యఫ్‌లో కలుపుటగాని, లేదా ఉపాధ్యాయులకిచ్చుటగాని జరపాలని, నెలాఖరుకు జీతాలివ్వాలని తీర్మానించారు.

**కల్వకుర్తి సమితి :** మహబూబ్‌నగర్ జిల్లా, కల్వకుర్తి సమితి సమన్వయసమావేశం 12-10-77న స్పెషల్ఆఫీసర్‌గారి అధ్యక్షతన జరిగింది అధికారుల తరఫున శ్రీ బి.డి ఓ. సమితి సిబ్బంది, యు.టి.యఫ్. తరఫున అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు సర్వశ్రీ టి. రామకృష్ణారెడ్డి, అలీహమెద్, జి. లక్ష్మారెడ్డిగార్లు జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ డి. వెంకటరెడ్డి, చర్చల్లో పాల్గొన్నారు. యస్.టి.యు. ప్రతినిధులుకూడా

సమావేశానికి హాజరయ్యారు. సి.డి. ప్రపోజల్స్ పైకిపంపేమని రాగానే ఇస్తామని; ఇంక్రిమెంట్లు శాంక్షన్‌చేసి ఎరియర్లు ఇస్తామని, యు.పి.యస్.లకు టీచర్లను సర్దుబాటు చేస్తామని, 1969 ఫిబ్రవరి, మార్చి ఏప్రియల్ యల్.ఐ.సి. ప్రీమియములు రికార్డ్సు సేకరించి త్వరలో యల్.ఐ.సి అఫీసుకు పంపుతామని, అక్రమబదిలీకి గురిఅయిన శ్రీ ఆరోన్, ఏ.యస్. జూవల్లిగార్కి న్యాయం కలుగజేస్తామని హామీయివ్వటమేగాక తగుచర్యలు తీసుకోవటం జరిగింది. అధికారుల సహకారానికి సమితిశాఖ అధ్యక్షులు అభివందనలు తెలియజేశారు.

**నర్సంపేట సమితి శాఖ :** 8-10-77న శ్రీ ఎం. సుందరయ్యగారి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వీరాస్వామి కృషి రిపోర్టు ఇచ్చారు పిదప జడ్.పి. హైస్కూళ్ళలో పని చేస్తున్న గ్రేడ్ I బి.యి.డి లకు, ప్రభుత్వ ఉద్యోగులకు హెడ్మాష్టర్లుగా వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని, ఇంటి అద్దె అందరికి ఇవ్వాలని, బకాయిలు వెంటనే చెల్లించాలని, అన్ని క్యాడర టీచర్లకు అదనపు ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వాలని వివిధతీర్మానాలు చేశారు.


## 2, 3, 4, 5 తరగతులకు అర్ధసంవత్సర పరీక్షా పత్రాలు సిద్ధంగా ఉన్నవి

ఉపాధ్యాయ సోదరీ, సోదరులారా!

గతంలో యు.టి.యఫ్. తూ.గో.జిల్లాశాఖ పక్షాన ప్రచురించిన ప్రశ్నపత్రాలను తీసుకొని ప్రోత్సహించిన మీ అందరికి అభినందనాలు. మళ్ళీ 1977 అర్ధ సంవత్సర పరీక్షా పత్రాలు మీ సూచనలు, సలహాల మేరకు యస్.ఇ.ఆర్.టి. మోడల్‌లో తయారై సిద్ధంగా ఉన్నవి

వీటి ద్వారా మిగిలిన ప్రతిపైసా యు.టి.యఫ్ కే చెందుతుంది. కాన కార్యకర్తలు, అభిమానులు మరింత ప్రోత్సహించి సహకరింప ప్రార్థన సొమ్ము ముందుగా పంపిన వారికి పోష్టల్ ఖర్చులు ఉచితం.

రేట్లు :- 5 వ తరగతి (హిందీతో) 0-35 పై.
2, 3, 4 తరగతులకు 0.25 పై.

ఇట్లు,
ఎ. లెనోర, కరస్పాండెంటు
యు.టి.యఫ్ ఎగ్జామినేషన్ సెంటర్
ఎంప్లాయీస్ హోం, అమలాపురం-533201


కానుకలు :- పై ఎగ్జామినేషన్ సెంటర్ నుండి చెన్నుపాటి భవననిధికి రు. 116/- తూ.గో.జిల్లా శాఖకు రు. 500 కరస్పాండెంటు శ్రీమతి ఎ.లెనోర అందించారు. అందుకు రాష్ట్ర, జిల్లాశాఖలపక్షాన వారికి మాకృతజ్ఞతలు!

**నల్గొండ జిల్లా శాఖ :** 9-10-77 న నక్రెకల్ హైస్కూలులో జిల్లాకార్యవర్గ సమావేశం శ్రీ పి. కృష్ణమూర్తి గారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ కృషి రిపోర్టుఇచ్చారు. చర్చల్లో సభ్యులంతా పాల్గొని వివిధ క్యాంపియన్లు జయప్రదం చేయటానికి నిర్ణయాలు తీసుకొన్నారు. పిదప రెండవవాయిదా సి.డి. వెంటనే చెల్లించాలని యన్.జి.బి.టి. సర్వీసులో వున్న బి.యి.డి పోష్టుల్ని వెంటనే అప్‌గ్రేడ్ చేయాలని, అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లకు సెలక్షన్ గ్రేడ్ ఇవ్వాలని, టి.ఏ. బకాయిలు వెంటనే చెల్లించాలని, అక్రమమైన డెప్యుటేషను ఉత్తర్వులను రద్దు చేయాలని సీనియర్ పండితుల సెలక్షన్ గ్రేడ్ ఉత్తర్వులు అమలు చేయాలని, 1-4-70 సంఖ్యా ప్రాతిపదికపై ప్రధానోపాధ్యాయుల నియామకపు ఉత్తర్వులు అమలు చేయాలని వివిధ తీర్మానాలు ఆమోదించారు.

### కృతజ్ఞతలు

యు.టి.యఫ్. కృషి ఫలితంగా గత 18 మాసాల నుండి జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల సిబ్బందికి రావల్సిన వేతనాలు వచ్చాయి. అంతేగాక 77-78 దాకా కంటిన్యుయేషన్ ఇచ్చారు. సమస్యా పరిష్కారానికై తీవ్ర కృషి చేసి సాయపడిన ఉపాధ్యాయ ప్రతినిధులైన శ్రీ యం. జె. మాణిక్యాలరావు, శ్రీ ఎం. మాధవరావు, శ్రీ డి. శివరామరాజుగార్లకు శ్రీ పి సత్యనారాయణ (నల్గొండ జిల్లా, ప్రధాన కార్యదర్శి) కృతజ్ఞతలు తెలియజేస్తున్నాడు.

**మలక్‌పేట హైస్కూలులో సభ:** హైదరాబాదు, మలక్‌పేట నెహ్రూ మెమోరియల్ హైస్కూలు ఆవరణలో షేఫ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శ్రీమతి మంగతాయారు అధ్యక్షతన 21-9-77న ఉపాధ్యాయుల సభ జరిగింది. శ్రీ శేఖర్ అసోసియేషన్ నివేదిక ప్రవేశ పెడుతూ ఉత్తమశ్రేణి ఫలితాల్ని సాధిస్తున్న అధ్యాపకుల్ని అభినందించారు. పిదప శ్రీ టి. పుల్లారావు (నగర యు.టి.యఫ్. ప్రధాన కార్యదర్శి) 'ప్రైవేటు పాఠశాలలు-ఉపాధ్యాయుల స్థితిగతులు' అనే విషయంపై మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల టీచర్ల దయనీయ స్థితిని వివరించి వారి రక్షణకై యు.టి.యఫ్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడుతుందని తెల్పారు పిదప రాష్ట్ర యు.టి.యఫ్. కార్యదర్శి శ్రీ యం. నరహరి 'ఉపాధ్యాయ ఉద్యమాలు-ఆవశ్యకత' అనే విషయంపై మాట్లాడుతూ యు. టి. యఫ్. టీచర్ల వృత్తి భద్రత, సంక్షేమాలకై ఎలా పోరాడుతున్నదీ వివరించారు. పిదప శ్రీమతి ఎ. రాజేశ్వరమ్మ 'వ్యక్తిగత విభేదాలు, విరికితనంవదలి సంఘటితంగావాలని ఉద్బోధించారు. శ్రీ రామకృష్ణ అభివందనలతో సభ ముగిసింది.

**ఉస్మానియా విశ్వవిద్యాలయ మోడల్ హైస్కూల్ యూనిట్:** 23-9-77 న హైదరాబాద్ నగర శాఖకు చెందిన ఉస్మానియా విశ్వవిద్యాలయ మోడల్‌స్కూలు యూనిట్ యు. టి. యఫ్. సమావేశం జరిగింది. అధ్యక్షులుగా శ్రీ ఎన్. చంద్రారెడ్డి, కార్యదర్శిగా శ్రీ సి. శ్రీనివాసమూర్తి

కార్యవర్గ సభ్యులుగా శ్రీ వి. బి. బి. శర్మ, శ్రీమతి ప్రేమలత, మరి ముగ్గురు కౌన్సిలర్లు ఎన్నికయారు.

**పిడుగురాళ్ళ సమితి :** గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా పిడుగురాళ్ళ సమితి యు.టి.యఫ్. అభిమానుల సమావేశం 3-9-77న జరిగింది. సమితిలో ఉద్యమవ్యాప్తికి నిర్ణయం తీసుకొని శ్రీ జె. ప్రకాశరావును సమితిసంఘ కన్వీనర్‌గా ఎన్నుకొన్నారు. సభ్యత్వ క్యాంపెయిన్ సమితిలో చురుకుగా సాగుతున్నది. అరోజే పిడుగురాళ్ళ సెంటర్‌కు జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజిరెడ్డి, కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథంగార్లు హాజరై యు టి.యఫ్. ఆశయాన్ని వివరించి వివిధ సమస్యలపై మాట్లాడేరు. 17-9-77న దాచేపల్లి సెంటర్‌కు శ్రీ వి.విశ్వనాథం హాజరై యు టి యఫ్. ఆశయాల్ని వివరించారు. 5-10-77న జరిగిన సమన్వయ సమావేశంలో శ్రీ విశ్వనాథంగారితోపాటు కన్వీనర్ శ్రీ జె. ప్రకాశరావు, దాచేపల్లి టి.ఎ. సెంటర్ కార్యదర్శి శ్రీ జాన్‌లింకన్, జూలకల్లు సెంటర్ కార్యదర్శి శ్రీ జి కృష్ణారావు, శ్రీ వెంకటరామిరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు. సీనియర్ జూనియర్ యింక్రిమెంట్లు తేడాల సవరింపు, క్రొత్తవారికి పి.యఫ్. నంబర్లు ఫేమిలీ బెనిఫిట్ స్కీము కార్డులు ఇస్తామని, రిటైరైన టీచర్లకు మరణించిన టీచర్లకు యఫ్. బి. యస్. మొత్తం చెల్లిస్తామని, శ్రీ యమ్.కృష్ణమూర్తి, గ్రేడ్II తెలుగు పండిట్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తామని, శ్రీ బి డి.ఓ.గారు హామీయిచ్చారు. సహకరించిన యి.ఓ. (విద్య) బి డి ఓ.గార్లకు సంఘబాధ్యులు అభివందనాలు చెప్పటంతో సమావేశం ముగిసింది.

**తెనాలి పట్టణ శాఖ :** 13-10-77 న తెనాలి మునిసిపల్ కమీషనర్ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమన్వయ సమావేశం జరిగింది. యు టి.యఫ్. తరపున పట్టణశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ జి. వి. అప్పారావు, శ్రీ వి.వి.యల్. నారాయణగారు శ్రీ వి. పిచ్చయ్య పాల్గొని దీర్ఘకాలంగా పరిష్కరింపబడని 21 అంశాలపై చర్చలు జరిపి తగు హామీలు పొందారు.

పి యఫ్. నిల్వలు నవంబరు 15 లోపల టీచర్లకు తెలియ జేయగలమని, ఇండ్ల స్థలాలు టీచర్లకు ఇవ్వగలమని, జై ఆంధ్ర కాలంలో అధికంగా పనిచేసినకాలాన్ని ఎరండ్ లీవుగా క్రెడిట్ చేయగలమని, పంచాయత్ ఎన్నికల సందర్భంగా స్టేషన్ వదల రాదనే ఉత్తర్వు ప్రకారం అందరికి లీవు క్రెడిట్ చేయగలమని సమ్మర్ ఇన్‌స్టిట్యూట్‌కు హాజరైన వారికి ఎరండ్ లీవు సౌకర్యం కలిగించగలమని, డూప్లికేట్ యస్.ఆర్. లు ప్రవేశపెట్టగలమని సంస్కృత పండిత నియామకము శ్రీమతి ఆర్. సుశీలగారికి గ్రేడ్ I హిందీ పండిట్ నియామకము పరిశీలించి తగు చర్య గైకొనగలమని, సప్లిమెంటరీ బిల్లులు మంజూరు చేయగలమని మేనేజిలోని ఇవ్వగలమని హామీలిచ్చారు. పండుగ అడ్వాన్సు అప్లై చేసిన వారందరికి రు. 250 చొ॥న ఇవ్వాలని ప్రతినిధులతో డిమాండ్ చేయబడింది.

**తూ.గో.జిల్లాశాఖ:** సబ్ కమిటి సమావేశం అమలాపురం, ఎంప్లాయీస్ హోమ్‌లో శ్రీ వి. బి. ముత్తారావుగారి అధ్యక్షతను 2-10-77 వ తేదీన జరిగింది. శ్రీ వి. సూర్యనారాయణరాజు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు నేటికి అనేక సమితులలోను, జిల్లా పరిషత్తు హైస్కూళ్ళలోను ఉపాధ్యాయుల కోరికననుసరించి అందరికి ట్రాన్స్‌ఫర్లు జరగనందుకు నిరసన తెలియ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి సభను ప్రారంభిస్తూ ఇటీవలరాష్ట్రవ్యాపితంగా ఉపాధ్యాయుల పోరాట 'కార్యక్రమాల్ని వాటి ఫలితాలను వివరించారు. పరీక్షా ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం విధించిన టార్గెట్టు పద్ధతిని నిరసించారు చర్చలలో శ్రీయుతులు జి, శ్రీరామమూర్తి, జి. చిట్టియ్య, ఎమ్. ఎస్. రంగాచార్యులు. కె. గంగిశెట్టి ప్రభృతులు పాల్గొన్నారు, అదేరోజు, అమలాపురం సమితి పట్టణ శాఖలు, ముమ్మిడివరం సమితిశాఖ సమావేశాలు జరిగినవి. అనంతరము ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు.

I. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:50 గా పెంచుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు తీవ్ర నిరసన తెలియజేస్తూ వెంటనే సదరు ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని, సెకండరీ పాఠశాలలలో 1:30 గాను, ప్రాథమిక పాఠశాలలలో 1:20 గాను, ఏజన్సీ పాఠశాలలలో 1:10 గాను నిర్ణయించాలని, II. ఉపాధ్యాయుల రిక్వెస్టు ట్రాన్స్‌ఫరను వెంటనే జరిపించాలని తీర్మానించారు. III. జిల్లాలో 5300 యు. టి. యఫ్. లో సభ్యులుగా చేర్పించాలని, పత్రికలు 1500 చేర్చాలని నిర్ణయాలు తీసుకొన్నారు.

**ఆదిలాబాద్ జిల్లా శాఖ :** 7-10-77 న శ్రీ ఎం. జె. మాణిక్యారావు (ఎం.ఎల్.సి) అధ్వర్యాన జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ వి. సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎం. వీరారెడ్డి, మంచిర్యాల పటణ శాఖ శ్రీ ఆర్. కిష్టయ్యగార్లు జిల్లా విద్యాశాఖాధికారితోను, జడ్.పి.శక్రటరీ గారితోను వివిధసమస్యలపై రాయభారాలు జరిపారు.

సీనియారిటీ ప్రాతిపదికగా అందరికి సెలక్షన్ గ్రేడ్ ఇవ్వాలని, జడ్.పి.సి కి చెందిన టీచరందరికి ప్రమోషన్లు ఇవ్వాలని, సరండర్ లీవు, జి పి.ఎఫ్. లోను మంజూరులో జాప్యం తొలగించాలని, మంచిర్యాల ఎయిడెడ్ పాఠశాల 'రాష్ట్ర భాష హిందీ విద్యాలయం'కు చెందిన టీచర్ల సర్వీను రెగ్యులరైజ్ చేయాలని డి ఇ.ఓ.గారిని రిప్రజెంట్ చేయగా 15 రోజులలో సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పండుగ అప్పుల మంజూరు గురించి, సెలక్షన్ గ్రేడ్ల గురించి జడ్. పి. శక్రటరీగారు త్వరలో పూర్తిచేస్తామనిహామీయిచ్చారు.

## ఆకివీడు సమితి ఉపాధ్యాయుల ఘనవిజయం

ప. గో. జిల్లా ఆకివీడు సమితి ఉపాధ్యాయులు సమితి యు.టి.యఫ్.శాఖ అధ్వర్యాన గత రెండునెలలుగా మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌లను అమలు చేయాలని ఆందోళనకు పూనుకొన్నారు. అనేక రాయబారాలు జరిపి చివరికి 27-10-77 లోపల న్యాయం కల్గించకపోతే ఆందోళనా కార్యక్రమం చేపడతామని నోటీసు ఇవ్వటం జరిగింది. ఫలితంగా జడ్.పి.

కార్యదర్శి, డి.యి.ఓ.గారు జోక్యం చేసుకొని ఆ సమస్యను పరిష్కరింపవలసిందిగా సమితి అధికారులను కోరేరు. కాని అప్పటికీ పరిష్కారం కానందున 7-11-77 నుండి రిలేనిరాహార దీక్ష సాగించుటకు ఉపాధ్యాయులు సంసిద్ధులయ్యారు. దానితో అధికారులుకదిలి 4-11-77న మొత్తం దరఖాస్తులు పరిశీలించి ఆ రాత్రికి రాత్రే 63 మందికి కోరిన ప్రకారం బదిలీ ఆర్డర్లిచ్చారు. దానితో గతసంవత్సర కాలంగా అనేక ఇబ్బందులకు లోనవుతున్న ఉపాధ్యాయులు సంఘాన్నింకా పటిష్ఠం చేసుకోవటానికి కృతనిశ్చయం వెల్లడించారు.

పై సందర్భంగా రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి, ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. సుబ్బరాజు, శ్రీ యం. మాధవరావు(యం.యల్.సి) ఉండి, ఆకివీడు సెంటర్‌లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశాల్లో పాల్గొన్నారు. యు.టి.యఫ్. ఆశయాన్ని వివరించటమేగాక సమస్యా పరిష్కారానికి మరింత సంఘటితం కావలసిందిగా ఆ సమావేశాల్లో ఉద్బోధించటం జరిగింది,

శ్రీ జి. యస్. ఆర్. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఆకివీడు సమావేశంలో చెన్నుపాటి భవననిధికి పిలుపిచ్చిన ఉపాధ్యాయులు శ్రీ జి. రాఘవరాజు ప్రోత్సాహంలో రు 1116 లు వాగ్దానం చేయటం జరిగింది. అనంతరం సమితి కార్యదర్శి శ్రీ జి. కృష్ణంరాజు, అధ్యక్షులు, శ్రీ అర్జునుడు, శ్రీ కె. సూర్యనారాయణరాజు, శ్రీ యన్. ఆశీర్వాదం, శ్రీ జి. రాఘవరాజుగార్లు సమితి స్పెషల్ ఆఫీసర్‌గార్ని బి. డి. ఓ. గార్ని కలిసి సమస్యల పరిష్కరించి సమితిలో ప్రశాంతత కాపాడినందుకు ధన్యవాదాలు తెలియచేశారు. తోడ్పడిన జిల్లా, రాష్ట్ర శాఖలకు కృతజ్ఞతలు అందించారు. తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ ఆశీర్వాదం, అండగా నిలబడిన ఉపాధ్యాయ వర్గానికి అభినందనలు తెలియజేస్తున్నారు.

## ప.గో.జిల్లాశాఖ-కౌన్సిల్ సమావేశం

యు.టి.యఫ్. పశ్చిమ గోదావరి శాఖ జిల్లా కౌన్సిల్ సమావేశం ది. 6-11-77 తేదీ శ్రీ కె. రాఘవరాజు అధ్యక్షతన అత్యంత ఉత్సాహంగా జరిగింది.

ఎం.ఎల్ సి. శ్రీ ఎం. మాధవరావుగారు, యు టి.యఫ్. ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు శ్రీ యుతులు ఎ. వెంకటస్వామి, పి. వి. సుబ్బరాజుగార్లు వివిధసమితి, పట్టణములనుండి సుమారు 180 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ యన్.ఆర్. పోలిశెట్టి కృషి ఆర్థిక నివేదికలు ప్రవేశపెట్టగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించిరి. జిల్లా ఆఫీసు బేరర్సు శ్రీ బి. యన్. గోపాలం; వి. శ్రీరామమూర్తిగార్లు కృషి రిపోర్టులు యిచ్చారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి రాష్ట్ర సంఘ కృషిసమస్యలపై రాష్ట్రప్రభుత్వ అధికారులతో హైదరాబాద్‌లో జరిపిన రాయబారాలు-సమస్యలు - వివిధ జిల్లాశాఖల నిర్మాణ పరిస్థితులు - ఫెఫ్టో నిర్మాణం - రానున్న కార్యక్రమాలు వివరించారు.

శ్రీ ఎం. మాధవరావుగారు సమాజానికి ఈనాటి విద్యావిధానం ఎందుకూ కొరగానిదిగా ఉందని, సమాజాభివృద్ధికి ఉపయోగపడే విద్య పాఠశాలలో ప్రవేశపెట్టాలని తమ చిత్తం వచ్చిన మార్పులు చేయడం వల్ల విద్యా విధానం బాగుపడదని జీవితావసమైన వృత్తితో విద్యను జోడించి బోధించాలని వివరించారు. సభ్యుల తనేక ప్రశ్నలకు జవాబు లిచ్చారు.

సమితిశాఖ, పట్టణశాఖల కార్యదర్శులు వారి కృషి రిపోర్టులు ప్రవేశపెట్టారు. సభ్యత్వం 3,500 చేర్చాలని పత్రిక చందాలు 600 చేర్చాలని 'చెన్నుపాటి' స్మారక భవనానికి 10 వేల రూపాయలు వసూలు చేయాలని పెరవలి, సమిశ్ర గూడెం ఆర్గనైజింగు కమిటీలు వేయాలని జిల్లాలో కొత్త ప్రాంతాలు భీమడోలు పెదపాడుసమితులలోశాఖలు నిర్మాణం చేయాలని నిర్ణయించారు.

రాష్ట్రసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పి వి, సుబ్బరాజు సందేశమిస్తూ రాష్ట్రంలో యు టి.యఫ్. పురోగతి సమస్యల పరిష్కారానికి ఆఫీసుకృషి వివరించి జిల్లాలో నూతన ప్రాంతాలకు శాఖలను విస్తరింప చేయాలని యువకులను ముందుకు తీసికొనివచ్చి నిర్మాణం పటిష్టం చేయాలని సందేశ మిచ్చారు.

జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ రాఘవరాజుగారి నాయకత్వంలో జిల్లాలో తణుకు తాడేపల్లిగూడెం తాలూకా హైస్కూళ్ళు పర్యటించాలని వారితో రాష్ట్ర నాయకులు శ్రీ ఎ. వెంకటస్వామిగారు పాల్గొనాలని నిర్ణయించారు. పెనుమంట్ర, పెరవలి సమితి కార్యకర్తలు టూరు జయప్రదానికి బాధ్యతలు తీసుకున్నారు.

పదవీ విరమణ వయస్సు 60 సం.గ చేయాలని సి. డి. ని పూర్తిగ ఒకే మొత్తంగా తిరిగి చెల్లించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు య.ఫ్.బి.యస్. అమలు ఒరపాలని, సి.డి. రెండవ వాయిదా జిల్లాపరిషత్, వివిధ సమితులు వెంటనే చెల్లించాలని జి.ఒ, 429 రద్దు అయినందున బ్రాంచి పోస్టుమాష్టర్లుగా ఉపాధ్యాయులను కొనసాగించాలని-ఉపాధ్యాయులకు సమితులలో పరస్పర బదిలీలు చేయాలని అనేక ముఖ్య సమస్యలపై తీర్మానాల్ని శ్రీ పొదిల కృష్ణమూర్తి ప్రవేశపెట్టగా ఆమోదించారు.

★

## బదిలీలు కావాలా?

(చాలామంది ఉపాధ్యాయులు కుటుంబాలకు దూరంగా ఇతర జిల్లాలలో సంవత్సరాలతరబడి కష్టనష్టాలకు గురిఅవుతూ కాలంగడుపుతున్నారు. వారికి తోడ్పడాలనే దృష్టితో ఈకొత్త శీర్షిక ప్రారంభిస్తున్నాం. మీ వివరాలు తెల్పిన యీ శీర్షిక క్రింద ప్రకటింపగలం. —సం॥)

కృష్ణాజిల్లా నుండి గుంటూరు జిల్లాకు మ్యూచువల్ బదిలీ కొఱకు

1. శ్రీ వి. జాన్, బి. యిడి, సోషల్‌స్టడీస్ జడ్. పి. హైస్కూలు, గొల్లనపల్లిపోస్టు, గన్నవరంతాలూకా కృష్ణాజిల్లా

2. శ్రీమతి వై. మేరి, హైయర్‌గ్రేడ్ గన్నవరం పంచాయతీ సమితి, కృష్ణాజిల్లా




## గుంటూరుజిల్లా ఉపాధ్యాయ నాయకుడు శ్రీ సి. హెచ్. గోపాలరాజుగార్కి సన్మానం

గుంటూరుజిల్లా రేపల్లె సమితిలో 30స.లు సర్వీసుచేసి జిల్లా ఉపాధ్యాయ ఉద్యమంలో ప్రముఖపాత్ర వహిస్తూ, ఖమ్మం మహాసభల్లో రాష్ట్రకార్యవర్గ సభ్యుడుగా ఎన్నికై జీవితమంతా ఉద్యమానికే అంకితంజేసిన శ్రీ సి. హెచ్. గోపాలరాజు రిటైరైన సందర్భంగా 16-10-77న రేపల్లె, ఆయోవా గరల్స్ హైస్కూలులో రాష్ట్రసంఘాధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు అధ్యక్షతన ఘనసన్మానం చేయబడింది. ఆ సభకు తాలూకా అంతటినుండి 400 మంది ఉపాధ్యాయులు, జిల్లా రాష్ట్ర ఉద్యమాల కార్యకర్తలు పలువురు హాజరయ్యారు.

మొదట సన్మాన సభ కన్వీనర్ శ్రీ ఎన్. వి. బసవయ్య పెద్దల్ని వేదికపైకి ఆహ్వానించారు. శ్రీ సుందరరావు వందే మాతరం గీతాలాపం, దీవి వెంకట నరసింహాచార్యులుగారి పద్యపఠనం పిదప కన్వీనర్ సన్మాన సంఘ నివేదిక సభకు సమర్పించారు.

పిదప శ్రీ గద్దె వీరరాఘవయ్య (రిటైర్డ్ ప్రన్సిపాల్) శ్రీ ఎం. జె. మాణిక్యారావు సన్మానితుని నూతన వస్త్రాలతో, శాలువాతో సన్మానించారు. శ్రీ కె. సూర్యనారాయణ (హెడ్మాష్టర్, జెడ్ పి. హైస్కూలు, ఉల్లిపాలెం) సన్మాన సంఘం తరఫున 2 వేలరూపాయల పర్స్ బహుకరించారు. శ్రీ కె హేమాద్రి హాండ్‌బ్యాగ్‌ను, శ్రీ యం. ఆర్. కిశోర్ పార్కర్ పెన్‌ను, శ్రీ మైనేని చెన్నుపాటి ఫొటోను ఇచ్చారు. శ్రీ రాజుగారి సేవల్ని గురించి సర్వశ్రీ జి. రాబర్ట్స్, సి. హెచ్. సుందరరావు, పి. జేసుపాదం, బి గోపాలరావు, ఐ. కోటేశ్వరరావు, వి. పాండు రంగ విఠల్, బి. రాధాకృష్ణమూర్తి మొదలగు వివిధ సెంటర్ల కార్యకర్తలు కొనియాడారు.

**పెద్దల అభివందనలు :** శ్రీ తుంగల రాధాకృష్ణ మూర్తి (వల్లపట్లసమితి మాజీఅధ్యక్షులు) శ్రీ డి. వెంకటేశ్వర్లు (హెడ్మాష్టర్, ధూళిపూడి) శ్రీ కె. వెంకటేశ్వర్లు (తోటపల్లి సర్పంచ్) శ్రీ గద్దె వీరరాఘవయ్య, శ్రీ కంఠంనేని వెంకట సుబ్బయ్య, శ్రీ ముత్తురెడ్డి శ్రీరాములు శ్రీరాజుగారి సేవల్ని ప్రస్తుతించారు. ఆ సభకు పెద్దలేగాక గుంటూరు విద్యాశాఖాధికారి శ్రీ ఇస్కా వసంతకుమార్ జిల్లాపంచాయతీ ఆఫీసర్ శ్రీ పి. బి. నాయుడు ఇతర విద్యాశాఖాధికారులుకూడా హాజరయ్యారు.

శ్రీ గోపాలరాజు తనకుబరిగిన సన్మానానికి కృతజ్ఞతాభివందనలు సమర్పించారు. శ్రీ టి. జ్ఞానేషు వందన సమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసింది.

Phone No. 78

**V. G. S. GOLDEN GUIDES**

6th Class to 10th Class Intermediate & all Degree courses for all subjects

7 th Class
All Text papers & Pocket Guides

10 th Class
MINI POCKET GUIDES

Intermediate
All text Papers

6th Class to 10th Class Science, Social studies, English Record Books,

Railway service Commission & public service Commission Guides, General Books, Novels and Dramas.

For Copies
**V.G.S. PUBLISHERS**
AMALAPURAM-533 201

## 'ఉత్తమ ఉపాధ్యాయ' సన్మాన గౌరవాన్ని నిరాకరించిన ఆదర్శ ఉపాధ్యాయుడు

అనంతపురంజిల్లా, ఒత్తలపల్లి, జడ్.పి. హైస్కూల్లో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న శ్రీ కె. గోవింద రెడ్డి తనను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించి 5-9-77 న అధికారులు సన్మానానికి హాజరుకమ్మని అనంతపురానికి ఆహ్వానింపగా నిరాకరించటం జరిగింది. ఓప్రక్క జిల్లాలో ఉపాధ్యాయులంతా అక్రమ బదిలీలకు గురయి ఉసూరుమంటూ ఉండగా ఇక ఉపాధ్యాయ సంక్షేమానికి అర్థంలేదని ఆయన దాన్ని నిరాకరించాడు. శ్రీ గోవిందరెడ్డి జిల్లా యు. టి. యఫ్. అధ్యక్షులు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

(పండిట్స్ ఇతర కేటగిరి ఉపాధ్యాయుల సెలక్షన్ గ్రేడు పోస్టులు)

## PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION, ANDHRA PRADESH HYDERABAD.

Rc. No. 5076/G2/76. Dated 22—10—1977.

Sub : Schools – Non – Government Schools – Revision of pay scales of School Teachers working under Zilla Parishads, Municipalities and Aided Schools – Orders–Issued–Special Category posts in the scale of Rs. 150-300 and 96-200 as on 1-4-1975 – Reg.

Read : 1. G. O Ms. No. 345 Education• Dt. 18—3—1976.

2. From Sri D. Sivarama Raju, M.L.C. Sri M. Balakrishnamma M. L. C. and Sri M. J. Manikya Rao, M.L.C. letter no 491/76, dt. 24—3—1976.

3. From Sri P. Bhujanga Rao, M.L C. and Sri K. Koteswara Rao M.L.C. letter No. Nil, dt. 30—3—1976.

Government in their order first read above, have sanctioned the creation of special category posts to other teachers viz. Physical Directors, all Language pandits Grade I etc., holding the scale of Rs. 150-300 (Pre-revised) scales to the extent of 1/3 of the total strength of the cadre as on 1-4-1975 in respect of non-Government secondary schools to enable them to get the scale of Rs. 230 – 430 (Pre – revised) on national basis subject to the condition that in the case of Non-Government Schools only 500 posts should be created annually. Similarly sanction was accorded for the creation of other teachers in the scale of Rs. 96-200 (Pre revised scales) to the extent of 25% of the total strength on the cadre as on 1-4-1975 in respect of Non-Government Secondary Schools so as to enable them to get the scale of Rs. 200-240 (Pre - revised) on national basic subject to the condition that in the case of non-government secondary schools only 5% of the total number of posts should be created annually.

The number of Special category posts for 1-4-1975 are alloted as detailed in a Annexures I and II in respect of Non-Government Schools (Zilla Parishads), Municipalities and Aided) Keeping in view the points mentioned in the G.O. read above.

The undermentioned officers are requested to take action in the matter immediately with the following instructions.

i. The District Educational Officers of the District in respect of Schools under Municipal Councils and Aided Managements, the Secretary of the Zilla Parishad, in respect of Zilla Parishad Institutions shall prepare a seniority list of the categories referred to in the Annexuries of these proceeding seperately in respect of Municipal Schools and Adided Schools and Panchayat Raj Institutions respectively on the basis of the service particulars obtained from the respective managements select candidates under each management based on strict seniority cum-merit and issue individual written orders to the teachers.

ii. For this purpose all the schools under Municipal Councils in the District shall constitute one unit.

iii. All the Schools under Zilla Parishads in the District shall constitute one unit.

iv. All the aided schools in the District shall constitute one unit.

v. Appointments by Promotion to these post shall be made strictly according to seniority cum-merit.

vi. The teacher holding the post shall cease to be in that category on transfer from one management to another.

vii. Not withstanding anything contained in these rules, Government shall have power to revise, modify or cancel these rules at any time.

viii. The excess number of posts shall be surrendered to the Director if any.

ix. Appeals shall vest with the Director whose orders shall be final. Receipt of these proceedings may be acknowledged.

(Sd.) x x x x
For Director of School Edn.

---

(పిఠాపురం మునిసిపల్ ఉపాధ్యాయుల జీతాల గురించి)

## MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

| From : | To |
|---|---|
| Sri K. Umapathy, I.A.S. | The Director of School |
| Director of Municipal | Education, |
| Admn., (A.P.) | Andhra Pradesh, |
| Hyderabad. | Hyderabad. |

Lr. Roc.No. 56360/77-C4. Dated : 22—10—1977

Sir,

Sub : Grants – Education grant-Pithapuram Municipality - Release of grants – Reg.

It is represented by the A. P. United Teachers Federation, Vijayawada that the teachers working in schools under Pithapuram Municipality were not paid salaries for the last 2 months as the Education grant has not so far been received by the Municipality. I therefore request you to arrange to allot Education grant to Pithapuram Municipality at once so that teachers may be paid their salaries.

Yours faithfully,
(Sd.) x x x
for Director.

## SPECIAL CATEGORY POSTS: ANNEXURE I & II

( T=Telugu; H= Hindi; SA= Sanskrit; UR= Urdu; DRG= Drawing; CRAP=Craft )

| DISTRICT | ZILLA PARISHAD | | | | | | | MUNICIPAL | | | | | | | AIDED | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | T | H | SA | UR | PFT | DR | CRA | T | H | SA | UR | PET | DR | CRAF | T | H | SA | UR | PET | DR | CRAF |
| Srikakulam | 20 | 22 | 2 | — | 5 | 5 | 3 | 1 | 1 | ... | — | 1 | — | ... | 1 | 3 | 1 | — | — | — | — |
| Visakhapatnam | 15 | 20 | — | — | 3 | 3 | 2 | 4 | 2 | 1 | — | 1 | — | — | 5 | 4 | 1 | — | 1 | 1 | 1 |
| E. Godavari | 23 | 23 | 4 | 1 | 8 | 4 | 2 | 5 | 3 | — | — | — | 1 | 1 | 8 | 4 | — | — | 2 | 2 | 1 |
| W. Godavari | 26 | 23 | 2 | — | 5 | 4 | 3 | 2 | 2 | — | — | — | — | 1 | 16 | 8 | 10 | — | 2 | 3 | — |
| Krishna | 33 | 28 | 1 | 1 | 7 | 7 | — | 5 | 3 | 2 | — | 2 | 1 | — | 12 | 2 | 2 | 1 | 2 | 1 | 2 |
| Guntur | 27 | 28 | — | 1 | 3 | 4 | — | 4 | 2 | — | ... | 1 | 1 | — | 12 | 6 | 1 | ... | 2 | 2 | 1 |
| Prakasam | 23 | 20 | — | 1 | 2 | 3 | 3 | 3 | 2 | 1 | — | — | 1 | — | 6 | 5 | 1 | — | 1 | 1 | 1 |
| Nellore | 23 | 20 | 1 | 1 | 2 | 4 | — | 2 | 2 | — | 1 | — | — | — | 7 | 5 | 1 | 1 | 1 | — | — |
| Chittore | 18 | 20 | — | 2 | 2 | 4 | — | 1 | 1 | — | — | — | — | — | 3 | 5 | 1 | — | — | — | — |
| Kurnool | 27 | 20 | — | — | 2 | 5 | — | 4 | 3 | — | — | 1 | — | — | 1 | 3 | — | — | — | — | — |
| Cuddahah | 23 | 20 | — | — | 2 | 2 | — | 1 | 2 | 1 | — | — | — | — | 2 | 3 | 1 | 1 | | | |
| Ananthapur | 15 | 17 | — | — | 3 | 2 | 2 | 3 | 2 | — | 1 | 1 | — | — | 2 | 3 | — | — | | | 1 |
| Hyderabad | 10 | 20 | — | 1 | 2 | 1 | — | | | | | | | | 1 | 2 | — | 1 | | | — |
| Khammam | 15 | 22 | — | — | 2 | — | 4 | | | | | | | | 1 | 2 | | | | | 1 |
| Warangal | 10 | 14 | — | — | 3 | 3 | 4 | | | | | | | | 2 | 1 | | | | | |
| Karimnagar | 10 | 14 | — | — | 3 | 1 | 3 | | | | | | | | — | 1 | | | | | |
| M. nagar | 10 | 12 | — | 1 | 2 | 1 | 2 | | | | | | | | 1 | 1 | | | | | |
| Nizamabad | 5 | 16 | — | — | 2 | 1 | 1 | | | | | | | | 1 | 1 | | | | | |
| Nalgonda | 15 | 22 | — | — | 3 | 1 | 1 | | | | | | | | 1 | 2 | | | | | |
| Medak | 12 | 11 | — | 2 | — | 1 | — | | | | | | | | 1 | — | | | | | |
| City | — | — | — | — | — | | — | | | | | | | | 12 | 18 | — | 5 | | | |
| Total | 370 | 392 | 10 | 12 | 63 | 57 | 30 | 35 | 25 | 4 | 3 | 7 | 4 | 2 | 95 | 83 | 19 | 9 | 11 | 10 | 9 |

| Sl. No. | DISTRICT | Category of the posts | Zilla Parishad | Municipal | Aided: | Total |
|---|---|---|---|---|---|---|
| 1. | Prakasam | Physical Director | 1 | — | — | |
| 2. | Nellore | ,, | 1 | — | 1 | |
| 3. | Kurnool | ,, | — | 1 | — | |
| 4. | Cuddapah | ,, | — | 1 | — | |
| 5. | Hyderabad | ,, | 2 | — | — | |
| 6. | Hyderabad City | ,, | — | — | 2 | |
| 7. | Nizamabad | ,, | 2 | — | — | 11 |
| 1. | Kurnool | Arabic | — | — | 1 | |
| 2. | Chittore | Tamil | 1 | — | 1 | |
| 3. | Srikakulam | Oriyaa | 2 | 1 | — | |
| 4. | Adilabad | Marati | — | — | — | |
| 5. | Hyderabad City | Marati | — | — | 2 | |
| 6. | Hyderabad City | Kannada | — | — | 1 | 9 |
| 1. | East Godavari | Music | 1 | — | — | |
| 2. | Krishna | ,, | 2 | 1 | — | |
| 3. | Nellore | ,, | 1 | — | 1 | 6 |
| 1. | Visakhapatnam | Sewing | 1 | — | — | |
| 2. | Krishna | ,, | 1 | — | — | |
| 3. | Guntur | ,, | — | — | I | |
| 4. | Prakasam | ,, | — | 1 | — | 4 |
| 1. | Krishna | M.T.Is | 1 | — | 1 | |
| 2. | Chittore | ,, | 1 | — | — | |
| 3. | Kurnool | ,, | 1 | 1 | — | 5 |
| 1. | Krishna | Weaving | 6 | — | 1 | |
| 2. | Guntur | ,, | 4 | — | — | |
| 3. | Kurnool | ,, | 2 | — | — | |

| Sl. No. | DISTRICT | Category of the posts | Zilla Parishad | Municipal | Aided. | Total |
|---|---|---|---|---|---|---|
| 4. | Cuddapah | ,, | 1 | – | – | |
| 5. | Nellore | ,, | – | 1 | – | 15 |
| 1. | Krishna | Carpentary | 2 | | – | – |
| 2. | Ananthapur | ,, | 1 | – | – | 3 |
| 1. | Nellore | P. V. Is | – | – | 1 | 1 |
| 1. | Krishna | Tailoring | 1 | – | 1 | |
| 2. | Kurnool | ,, | 1 | – | – | 2 |
| 1. | Guntur | Agri., Instrur | 1 | – | – | 1 |

(ఆంధ్రప్రదేశ్ పి.ఇ.టి. ల కాన్ఫరెన్సుకు ఆన్ డ్యూటీ సౌకర్యం)

## GOVERNMENT OF ANDHRA PRADESH
### ABSTRACT

Physical Education – Andhra Pradesh Physical Education Teachers Association – Conference at Bheemavaram from 20-12-1977 to 22-12-1977 – Permission to attend the Conference – Orders – Issued.

EDUCATION (S. 2) DEPARTMENT

G. O. Ms. No. 983 Dated the 6th October, 1977

Read the following :

i. G. O. Rt. No. 1635 – Edn., dt. 7-12-1967.

ii. From Sri D. Sivaramaraju, M.L C. & Convenor, State Level Physical Education Association Conference, 1977 Lr., dated 25-8-1977.

iii. From the Director of Higher Education, Lr. No. 708-KI-4/77. dated 13-9-1977.

iv. From the Director of School Education, Lr. No. 523-V2/77, dated 27-9-1977.

ORDER :

Government permit the Principals of all the Degree/Junior Colleges (both private and Government) and Headmasters of all Secondary Schools in the State. to depute one Physical Education Teacher, if the strength is less than 400, and two Physical Education Teachers, if strength is more than 400, and two Physical Directors from Degree Colleges and two Physical Directors or Physical Education Teachers from Junior Colleges, and also one Physical Director from each of the Comprehensive College of Education, and Colleges of Education in the State and 4 members from each of the Physical Education Colleges to attend the Andhra Pradesh Physical Education Teachers' Association Conference to be held at D. N. R. College, Bheemavaram, West Godavari District from 20-12-1977 to 22-12-1977,

2. Apart from the above teachers, the Inspector of Physical Education, Hyderabad Chief Inspector of Physical Education, Kakinada, Inspectress of Physical Education, Hyderabad, Regional Inspectors of Physical Education are also permitted to attend the above Conference.

3. The expenditure on the delegates towards T. A. and D. A. and also the delegation fee, and Association fee, as shown below shall be met from Group 'A' of the Special Fee Funds, in regard to High Schools, and Special Fee (Games Fee) Funds, in regard to the Colleges and Junior Colleges. With regard to Inspecting Officers the expenditure may be met from the budget of the respective offices.

| Institution. | Delegation fee per head. | Association fee. |
|---|---|---|
| Colleges/Junior Colleges. .... | Rs. 15/- | Rs. 2/- |
| High Schools. .... | Rs. 10/- | Rs. 2/- |

4. The period of the absence of the delegates from Head-quarters during the above Conference (including to and fro journey days), shall be treated as on duty.

5. This Order issues with the concurrence of Finance & Planning (E. E ) Department - vide their U. O. No 2865/2158/E.E./77-1., dated the 1st October, 1977.

(By order and in the name of Governor of Andhra Pradesh.)

C. SRINIVASA SASTRY,
Secretary to Government.

............

టి. యస్. యల్. సి. పరీక్షలు – మార్కుల కన్‌సెషన్‌గురించి

## GOVERNMENT OF ANDHRA PRADESH

From
Sri T. Venkata Reddy, M. Sc , M, Ed.,
Deputy Commissioner for Govt. Examinations, Andhra Pradesh,
HYDERABAD.

To
The General Secretary,
A. P. United Teachers Federation,
Akulavari Street,
VIJAYAWADA- , Krishna Dt.

Rc. No. 40 C1/77./18—11—1977.

Sir,

SUB: T. S. L. C. Public Examination-Further chances to failed candidates-Permission-Regardidg.

REF: Your Letter No. 47, dated 13—10—1977 and 15—10—1977.

With reference to your letters cited, I am to inform you that the matter regarding the conduct of examinations for the failed T. S. L. C. candidates had been addressed the Director of School Education, A. P, Hyderabad for consideration.

Further, I am to inform you that the condonation of deficiency of 15 marks in one or more subjects, (subject to the condition that the deficiency in any one subject shall not exceed ten marks) has been accorded during the T.S.L.C. Examination held in April, 1977 for the Int. Secondary Grade (2 years course).

Yours faithfully,
T. V. Reddy,
Deputy Commissioner.

---

(యు. టి. యఫ్, విద్యామహాసభలకు ఓరియంటల్ కాలేజి ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీ ఉత్తర్వు)

## PROCEEDINGS OF THE DIRECTOR OF HIGHER EDUCATION. ANDHRA PRADESH, HYDERABAD.

Rc. No. 626-K1—4/77. Dated: 17—8—1977

Sub :- Conference-State level Educational conference at Khammam-Organised by A. P. United Teachers Federation from 16—8—77 to 19—8—1977-Permission-To attend the conference-Regarding.

Read :- 1. D's Proc. Rc. No. 626-K1-4/77 dt. 1—8—77
2. D's Proc. Rc. No. 626-K1 4/77 dt. 11—8—77
3. Lr. Nil. dt. 12—8—77 from the Secretary, A.P.U.T.F. Hyderabad.
4. Representation of Sri M. Madhava Rao MLC. dt. 29—7—77

The undermentioned Principals are informed that Sri M. Madhava Rao MLC in his reference cited has requested the Director to permit the teachers working in Degree and Junior Colleges (Government and Private) to partic pate in State Level Conference and Seminar on Educational problems proposed to be conducted by the Andhra Pradesh United Teachers Federation at Khammam between 16—8—1977 to 19—8—1977 treating their absence as on duty.

The Principals of all the Oriental colleges (Including Junior Colleges) are hereby permitted to depute not more than two staff members of their colleges to attend the above conference on the dates mentioned therein, treating their absence as on duty without any financial commitment to Government.

I. V. CHALAPATHI RAO,
For Director of Higher Education.

ఎయిడెడ్ స్కూలు ఉపాధ్యాయుల శలవులు, ఇంక్రిమెంట్లగురించి

## GOVERNMENT OF ANDHRA PRADESH
Education (H) Department

Memorandum No 65077/H1/76-2. Dt. 13-10-77

Sub:- Elementary Education-Teachers working in the aided schools-Sanction of leave and increments by the Deputy Inspector of Schools Orders issued.

Ref :- From the DSE., Lr. Rc. No.100/B1-2/75 Dated. 14-10-76
2. From the DSE., Lr. Rc No.100/B1-2/75 Dated. 26-7-77

In the circumstances stated by the Director of School Education in his letters cited Government authorise the Deputy Inspector of Schools concerned to sanction leave and annual increments to the teachers of such of the aided elementary schools in respect of which direct payments are made or where there are no approved correspondents.

These orders issued with the concurrence of Finance & Planning Department Vide U. O. No. 75808/1296/103, dated. 30-9-77.

D. H. De Rebello,
Joint Secretary to Government.

( టి. యస్. యల్. సి. పరీక్షలకు మార్కుల కన్వెషను )

## GOVERNMENT OF ANDHRA PRADESH

From
Sri T. Venkata Reddy, M. Sc., M. Ed.,
Deputy Commissioner for Government,
Examinations, Andhra Pradesh,
HYDERABAD.

To
Sri M. Madhava Rao, M. L. C.,
39/A, Old M. L. A. Quarters,
HYDERABAD.

Rc. No. 31 C1/77 Dated 7—9—77.

Sir,

Sub : T. S. L. C Public Examination, April, 1977-Concession of marks-Regarding.

Ref : Your letter dated : 4—8—1977

With reference to your letter cited, I am to State that the results of the Integrated Secondary Grade (2 Years course) and S. G. B. T. (One Year Course) held in April, 1977 were reviewed and it was decided to moderate the results as follows :

i) INTEGRATED SECONDARY GRADE (TWO YEARS COURSE)

It was decided to condone a deficiency of fifteen marks in one or more subjects, subject to the condition that the deficiency in any one subject shall not exceed the marks.

ii) S G B T. (ONE YEAR COURSE)

It was decided to condone a deficiency of ten marks in one or more papers subject to the condition that the special minimum of 20% in any subject is not further reduced.

Yours faithfully,
(Sd.) Deputy Commissioner.



153. శ్రీమతి కె. లిల్లీబాయి,
భీమవరం, ప॥గో॥ జిల్లా.




157. శ్రీమతి యం.పూలమ్మ.
ఎం ఓ.ఎల్. హైద్రాబాద్.



158. శ్రీమతి అర్.లీలాబాయి.
మధాపూర్, నల్గొండజిల్లా.



149. శ్రీసి. హెచ్. సూర్యనారాయణ,
సిద్ధాంతం, ప॥గో॥ జిల్లా.



151. శ్రీ జి వేణుగోపాలశెట్టి,
గొల్లలకోడేరు, ప॥గో॥జిల్లా.



154. శ్రీ పి. వీ ర య్యా,
పోచారం, ఖమ్మంజిల్లా.



155. శ్రీ కె. వెంకటేశ్వర్లు,
తిరుపతి, చిత్తూరుజిల్లా.

150. శ్రీమతి పి. విజ్ఞాపనమ్మ,
పెదమాటిపాలెం, ప॥గో॥జిల్లా.

152. శ్రీ యం.రామృష్ణంరాజు
పెదకాపవరం, ప।గో।జిల్లా.

156. శ్రీ గోపిరెడ్డిగోపాలరెడ్డి,
నడిగూడెం, నల్గొండజిల్లా



తమకుమారె చి॥సౌ॥వరలక్ష్మి చి॥డా॥ పి బంగా।రాజుల
వివాహ సందర్భాన శ్రీ మంతెన రామకృష్ణంరాజుగారి కానుక 116/-

— అందరికీ మా అభినందనలు.

గ్రామ్స్: డీలక్స్

ఫోన్స్: 1256, 1257, 1258, 903, 986

సు స్వా గ త ము

నెల్లూరు పట్టణంలో స్వల్పకాలంలో పేరొందిన మరపురాని మధురమైన
సౌకర్యాలకు ప్రసిద్ధిగాంచిన ఏకైక భవనం

# చంద్రభవన్ (డీలక్స్)

పరిశుభ్రతతో పలురకాల సదుపాయాలతో కూడిన ఎయిర్‌కండిషన్డ్ విశ్రాంతి భవనం

చంద్రభవన్ (డీలక్స్ ఎ.సి.) స్వతంత్రపార్కువద్ద
ట్రంక్ రోడ్డు - నెల్లూరు (ఎ.పి.)



గ్రామ్స్: మంజు

SC

ఫోన: 215

# మంజు శారీ సెంటర్

చిన్న బజార్, కొత్తగూడెం

రమణీయమైన రంగులు, కమనీయమైన డిజైన్లు, నవ్యత - నాణ్యతయేగాక
నవనాగరికతకు పేరొందిన రకరకముల "ఖటావ్ మిల్సు" వస్త్రములు, మరియు
అన్నిరకముల మిల్లులచీరెలు సరసమైన ధరలకు లభించును.

స్త్రీల వస్త్రములకు మా ప్రత్యేకత

పండుగ సందర్భాల్లో ప్రత్యేక తగ్గింపు లుంటాయి

నెలనెలా తీసే 'డ్రా'ల్లో బహుమతులు లభిస్తాయి.

మా వస్త్ర సంపదను తప్పకుండా దర్శించండి.



Published by M. Venkataratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. offic
Akulavari Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2
Editor: M. Venkataratnam


22